ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
ఆదివారం 1 జూన్ 2025

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్



యోగా చేస్తున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

నందలూరు, మే 31 (ఆంధ్ర జ్యోతి) : నిత్యం యోగా సాధన వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. యోగాంధ్ర-2025 జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా సౌమ్యనాథస్వామి ఆలయం వద్ద శనివారం కలెక్టర్ ఆధ్వ ర్యంలో వెయ్యి మందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా నేడు వెయ్యి మందితో కలిసి యోగాసనాలు వేసినట్లు తెలిపారు. ఇక్కడ వేసిన ఆసనాలను నెలరోజుల పాటు అభ్యసం చేస్తూ దానిని నిజజీవితంలో భాగంగా మలచు కోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంలో భాగస్వాము లైనవారందరికి కూడా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా మొదట ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరిం చాయి. రాజంపేట హైదర్‌నగర్‌కు చెందిన న్యాయశాస్త్రం రెండో సంవత్సరం చదువుతున్న ఆర్ఏఈ మహిద్య వేసిన యోగాసనాలు అంద రినీ అబ్బురపరిచాయి. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, డీపీవో జగన్నాథ్‌సింగ్, సబ్ డీఎఫ్‌వో సుబ్బరాజు, ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసు బ్రమణ్యం, జిల్లా పర్యాటక అధికారి నాగభూ షణం, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు వెంకట రత్నం, ఎక్సైజ్ అధికారి మధుసూదన్, పీఆర్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్‌శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, డీఎంహెచ్‌వో ఉషశ్రీ, డీఎస్డీవో గౌస్‌బాషా, పశుసంవర్ధకశాఖ అధికారి, మండల స్పెషల్ అధికారి గుణశేఖర్ పిళ్లై, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఈవోపీఆర్డీ సునీల్ కుమార్, ఎంపీడీవో రాధాకృష్ణంరాజు, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలు వింటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మంత్రి చిన్నమండెం మండలం బోరెడ్డిగరిపల్లెలోని తమ నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్కరూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దే శ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమ స్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతని స్తోందన్నారు. జిల్లాలో ఉన్న వివిధ శాఖల అధికారులు పేదల సమస్యలను సీరియస్‌గా తీసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

చదువు పేరు చెబితేనే మధ్యతరగతి ప్రజలకు చెమటలు పడుతున్నాయి. బండెడు ఖర్చులు వారికి దడ పుట్టిస్తున్నాయి. జూన్ నెల ప్రారంభం అయిందంటే వారిలో ఆందోళన మొదలవుతుంది. ఏటా పెరుగుతున్న పాఠశాల ఫీజులు.. అవసరం ఉన్నా లేకున్నా తప్పక కొనాల్సిన బండెడు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, బూట్లు, టిఫిన్ బాక్సుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. చివరకు చదువులే భారంగా మారుతున్నాయి. నర్సరీ మొదలు కళాశాల విద్య వరకు వేలాది రూపాయలు ధారపోసి చదువులు కొనుక్కోవాల్సి వస్తోంది. ప్రతి ఏడాది ఐదు నుంచి పది శాతం వరకు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.



బ్యాగులు కొంటున్న విద్యార్థులు



జూన్.. భయం

● ఏటా పెరుగుతున్న పుస్తకాలు, యూనిఫామ్ ధరలు

● తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

కడప ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): గతంలో ఎన్నడూ పెరగినంతగా ఈ ఏడాది నోటు పుస్తకాల ధరలు పెరిగాయి. క్లాస్ మేట్ ఒక నోటు బుక్కు గతేడాది రూ.50ఉం డగా ఈ ఏడాది రూ.70 అయింది. ఏడాదిలో ఒక్కసారిగా రూ.20 పెరిగింది. మిగతా కంపెనీల నోటు పుస్తకాలపై కూడా రూ.5 నుంచి రూ.10 వరకు పెరిగింది. కొన్ని పాఠ శాలల్లో కేవలం 'క్లాస్‌మేట్' నోటు పుస్తకాలు మాత్రమే కొనుగోలు చేయాలని సూచిస్తు న్నారు. అలాగే పాఠ్యపుస్తకాల ధరలు కూడా ఐదుశాతం పెరిగాయి.

జూన్‌లో ఆర్థిక ఇబ్బందులే...

జూన్ నెల వచ్చిందంటే విద్యార్థుల తల్లిదం డ్రుల్లో గుబులు మొదలవుతుంది. ఏటా పెరుగుతున్న స్కూల్ ఫీజులు, పుస్తకాల ధరలు తలుచుకుంటే ఆందోళన పెరుగు తోంది. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చుక్కలనంటాయి. సౌకర్యాల మాట ఎలా ఉన్నా వేలాది రూపాయల ఫీజులు తల్లిదండ్రులకు భారంగా మారాయి. పరీక్షల య్యాక విద్యార్థులకు సెలవులు వస్తాయి. సెలవులు పూర్తవుతున్నాయంటే తల్లిదం్రు లకు అసలైన పరీక్ష మొదలవుతుంది. మరో 12 రోజుల్లో బడిగంట మోగనుంది. సెల వులు ముగిశాక పాఠశాలలు తెరవనున్న తరుణంలో పేద, మధ్యతరగతి తల్లిదం డ్రులు ఆర్థిక పరీక్షకు సిద్ధమవుతున్నారు. స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్, బ్యాగులతో పాటు ఇతర ఖర్చులు వారిని కలవర పరుస్తున్నాయి. వీటితో పాటు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ధరల విపరీ తంగా పెరగడంతో ఆందోళన చెందుతు న్నారు. సరైన ఆర్థిక స్తోమత లేని వారు అప్పుల కోసం పక్క చూపులు చూస్తున్నారు.



నోటుబుక్కులు కొంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

యూనిఫాం ధరలూ అంతే

జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు వీధికి ఒకటి చొప్పున ఉన్నాయి. విద్యార్థులు తప్పనిసరిగా యాజమాన్యాలు సూచించిన యూనిఫాంనే ధరించాలి. వాటి ధరలు కూడా చుక్కల్లో ఉన్నాయి. గత ఏడాది నర్సరీ విద్యార్థి యూనిఫాం ధర రూ.400 ఉంటే ఈ ఏడాది రూ.500 అయింది. అబ్బాయిల షూ, ప్యాంట్.. అమ్మాయిల యూనిఫామ్స్ దాదాపు ఒకే ధర ఉంటున్నాయి. ఒక విద్యార్థికి కనీసం రెండు జతలు కొనాల్సిందే. జిల్లా కేంద్రంతో పాటు పలు మున్సిపాలిటీలలో వస్త్రదుకాణాల్లో రెడిమేడ్ దుస్తులు అందుబా టులో ఉన్నాయి. ఆయా పట్టణాల్లో డిమాం డ్‌ను బట్టి అక్కడి దుకాణదారులే ధరలు నిర్ణయిస్తారు. దుకాణదారులతో పాఠశాల యాజమాన్యాలకు కూడా లింకులు ఉంటా యి. మరికొంతమంది విద్యార్థుల తల్లిదం డ్రులు వస్త్రాన్ని కొని కుట్టించుకుంటున్నారు.

బూట్ల ధరలు పైపైకి

విద్యార్థులు ఉపయోగించే బూట్ల ధరలు ఏటా పెరుగుతున్నాయి. పలు పాఠశాలలు తప్పనిసరిగా బ్రాండెడ్ బూట్లు కొనుగోలు చేయాలని గట్టిగా చెబుతున్నారు. గత సంవత్సరం బూట్లు చిన్న పిల్లలకు రూ.300 ఉండగా ఈ ఏడాది అది రూ.100 వరకు పెరిగాయి. ఉన్నత పాఠశాల విద్యార్థులవి రూ.400పైనే ఉంది. ప్రముఖ సంస్థల బూట్ల ధరలు 5 నుంచి 10శాతం వరకు పెరిగాయి.



అమ్మకానికి సిద్ధంగా షూలు

మోడల్స్‌ను బట్టి బ్యాగుల ధరలు

నర్సరీ నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు అందరికీ పుస్తకాలు, బ్యాగులు అవసరమే. మార్కెట్‌లో చిన్నారులను ఆకర్షించేలా వివిధ ఆకృతుల్లో రంగురంగుల్లో బ్యాగులు అందు బాటులో ఉన్నాయి. అదే 6వ తరగతి నుంచి పదో తరగతి వారికైతే వారి మోతకు తగ్గట్లు నాణ్యత గల బ్యాగులు తీసుకోవాల్సి ఉంటుంది. చిన్నపిల్లలకు రూ.250 నుంచి బ్యాగులు మొదలవుతున్నాయి. మంచిదంటే రూ.1000కి పైగా పెట్టాల్సిందే. ఈ ఏడాది బ్యాగుల ధరలు రూ.300 నుంచి రూ.500 వరకు పెరిగాయి. మంచి కంపెనీలకు చెందిన బ్యాగులు కావాలంటే తప్పనిసరిగా రూ.2వేల కంటే ఎక్కువ రేట్లతో ఉన్నాయి. ఈ లెక్కన సగటున ఒక్కో విద్యార్థిపై రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అద నంగా ఖర్చు చేయాల్సి వస్తోందని తల్లిదం డ్రులు ఆందోళన చెందుతున్నారు.



7న థీమ్ పార్కు వద్ద యోగా

థీమ్ పార్కును పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్



108 విగ్రహం వద్ద స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్

రాజంపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలంలోని బోయనపల్లె వద్ద ఉన్న అన్నమయ్య థీమ్‌పార్కును శనివారం కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రతో కలిసి పరిశీలించారు. చారిత్రాత్మక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 7న అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజంపేట తహశీల్దారు పీర్‌మున్నీ, ఎంపీడీవో వరప్రసాద్‌లతో కలిసి యోగా ఏర్పాట్లకు స్థలం పరిశీలించారు. ఈ పార్కులో ఎంతమంది కూర్చుని యోగా చేయవచ్చని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఎంపీడీవో, తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ ప్రాంతంలో అన్నమయ్య సంకీర్తనలు పాడేవారు ఎవరైనా ఉంటే వారిని ఆహ్వానించి వారి చేత అన్నమయ్య సంకీర్తనలు ఆలపిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాకారులు లేనిపక్షంలో మైకు ద్వారా అన్నమయ్య సంకీర్తనలు ప్లే చేయాలని తెలిపారు. యోగా కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

సౌమ్యనాథస్వామిని దర్శించుకున్న కలెక్టర్

నందలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథస్వామిని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ శనివారం దర్శించుకున్నారు. రాజంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ అధ్యక్షులు యెద్దల విజయసాగర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చక్రాల సాయినాథ్, టీఎన్ఎస్ఎఫ్ వేణు, టీడీపీ నాయకులు మోడపోతుల రాము, తహసిల్దారు పుల్లారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందచేసిన కలెక్టర్



వృద్ధురాలికి పింఛన్ అందచేస్తున్న కలెక్టర్ శ్రీధర్

రాజంపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపాక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతినెలా ఒకటో తేదీ పింఛన్లు ఇస్తున్నారా లేదా? పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడుగుతున్నారా? మీకు ప్రతినెలా ఒకటో తేదీ ఎంత పింఛను ఇస్తున్నారని లబిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ ప్రతినెలా 4 వేల రూపాయలు పింఛను ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. ఇందులో ఒక్క రూపాయి తక్కువ వచ్చినా వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆదివారం సెలవు కాబట్టి ఒక్క రోజు ముందే 31వ తేదీ పింఛన్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దారు పీర్ మున్నీ, పంచాయతి కార్యదర్శి చలపతి, పింఛను పంపిణీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఫస్ట్

రాయచోటి (కలెక్టరేట్), మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఫస్ట్ ప్లేస్‌లో నిలిచిందని డీఆర్‌డీఏ ఇన్‌చార్జి పీడీ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పింఛన్ల కార్యక్రమాలు సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 6 గంటలకే ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. శనివారం సాయంత్రానికి 94.37 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బందిని ఆయన అభినందించారు.

అందరిదీ అదే గోల..!

- అభివృద్ధి జరగలేదని ఆవేదన
- మున్సిపల్ మీట్‌లో కౌన్సిలర్ల నిరసన
- సీజనల్ వ్యాధులతో జాగ్రత్త : చైర్‌పర్సన్ మనూజ



మాట్లాడుతున్న కమిషనర్ ప్రమీల, చిత్రంలో చైర్‌పర్సన్ మనూజ

మదనపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లంది. వార్డుల్లో ఎక్కడి పనులు అక్కడే. అభివృద్ధి జాడే లేదు. చెప్పుకోవడానికి ఏమీ లేదు. వీధుల్లో తిరగాలంటేనే ప్రజలు అడిగే ప్రశ్నలకు, నిలదీతలకు తలవంచుకుని వెళ్లాల్సి వస్తోంది. కనీసం అత్యవసరమైన ఏరియాలో రూ.లక్ష ఖర్చు చేసి రోడ్డు నిర్మించడం పక్కన పెడితే, మురికినీరు వెళ్లడానికి కల్వర్టు కూడా నిర్మించలేకపోయాం అంటూ మెజారిటీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ వి.మనూజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎప్పటిలాగే ఈసారీ అదే ఆవేదన వెలిబుచ్చారు. ఇలా మాట్లాడిన వారంతా పురపాలికలో కొలువుదీరిన వైసీపీ కౌన్సిలర్లే. ఈ సందర్భంగా కౌన్సిలర్ పెరవలి రాజేశ్ మాట్లాడుతూ తన వార్డులో నాలుగేళ్లలో రూ.5 లక్షల పనిచేసే అయిదు పనులు మాత్రమే చేపట్టామన్నారు. తన వార్డు పరిధిలో నాలుగు సచివాలయాలు వస్తాయని, ఎక్కడా సచివాలయంలో ఉద్యోగులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పనుల మీద వెళ్లే ప్రజలకు సరైన సమాధానం కూడా రావడం లేదని వాపోయారు. 33వ వార్డు కౌన్సిలర్ మందపల్లె వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలోనే తన వార్డు పెద్దదని, అటు జనాభా పరంగా, ట్యాక్సుల చెల్లింపులోనూ ప్రథమస్థానంలో ఉందన్నారు. అయితే అక్కడి ప్రజలకు కనీస సౌకర్యాలైన రోడ్లు, కాలువలు నిర్మించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా అత్యవసరమైన చోట రోడ్డు నిర్మించలేక, ప్రజల నుంచి నిత్యం చీవాట్లు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. రాజకీయాల్లోకి వచ్చి తప్పు చేశానని, ఇలాంటి పరిస్థితి మరెవరికీ వద్దంటూ సమావేశం నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.ఎ.నూర్‌ఆజాం పరిస్థితీ ఇంతే. స్థానిక సైదాపేటలో డ్రైనేజీ నిర్మించాలని మూడేళ్లుగా చెబుతున్నా..పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నిత్యం తనను నిలదీస్తున్న ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తానేమీ రోడ్లు అడగలేదని, అత్యవసరమైన చోట డ్రైనేజీ మాత్రమే అడుగుతున్నట్లు ఆయన సమావేశం దృష్టికి తెచ్చారు. అలాగే బాహుదానదిలో చెత్త, ఇతర వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా పోరాటం చేస్తున్నా ఫలితం లేదని వైస్‌చైర్మన్ వాపోయారు. మరో కౌన్సిలర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఇప్పటికే నాలుగున్నరేళ్లు పూర్తయిందని, ఇక మిగిలిన ఆరు నెలల్లో ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు.

మరో కౌన్సిలర్ బి.ఎ.ఖాజా మాట్లాడుతూ మున్సిపాలిటీలో అద్దె భవనాల్లో నడుస్తున్న వార్డు సచివాలయ భవనం యజమానులకు ఎనిమిది నెలలుగా అద్దెలు చెల్లించలేదని, ఇలా అయితే అద్దెపై ఆధారపడి జీవించే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారపుసంత, దినసరి గేటు వసూళ్లపై రెండు నెలలుగా వివాదం నడుస్తుండగా, ఇన్ని రోజులు గేటు వసూళ్ల ఎవరు.. ఎంత చేశారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌కు దీన్ని ఏ లెక్కన జమ చేస్తా రో చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ ఎస్.ముబినా మాట్లాడుతూ గేటు వసూళ్ల వివాదంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతోందన్నారు. రోజువారీ ఎవరు వసూలు చేస్తున్నారు.? ఎంత చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

20వ వార్డు కౌన్సిలర్ పి.తులసి మాట్లాడుతూ అధికార పార్టీ నుంచి తాను ఒక్కరే టీడీపీ నుంచి గెలిచానని, ఆ వార్డులో అభివృద్ధి పనుల్లో వివక్షచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వార్డు మున్సిపాలిటీలో ఉందా? లేదా? అంటూ ప్రశ్నించారు. అజెండాలోకి వచ్చిన అంశాలను రెండు నెలలుగా కక్ష గట్టి ఆమోదం తెలపకుండా అడ్డుకుంటున్నారని తులసి వాపోయారు. అలాగే కౌన్సిలర్లు వశీం అక్రమ్, రామిశెట్టి శివయ్యలు తమ వార్డులో నెలకొన్న సమస్యలు, జరగని అభివృద్ధి పనులపై ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల మాట్లాడుతూ అభివృద్ధి పనులపై కొందరు కౌన్సిలర్లు అడిగినట్లు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామన్నారు. సీఎఫ్ఎంఎస్‌తో బిల్లులు కాక పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో సమస్య వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రీన్‌చానెల్ ఏర్పాటు చేసిందని, త్వరలో పెండింగ్ బిల్లులు చెల్లింపులు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నలుగురు కౌన్సిలర్లు ప్రస్తావించినట్లు అత్యవసరమైన పనులను త్వరలోనే పూర్తిచేయనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. సమావేశం ప్రారంభంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శానిటేషన్ మరింత మెరుగు పరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అజెండాలోని అయిదు అంశాలు మినహా మిగిలిన వాటిని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

పులిచెర్లకు తరలిన ఒంటరి ఏనుగు

- ఊపిరి పీల్చుకున్న పీలేరు ప్రజలు



రొంపిచెర్ల మండలం గాడిదేటివారిపల్లె వద్ద పీలేరు ఫారెస్టు సిబ్బంది

పీలేరు, మే 31 (ఆంధ్రజ్యోతి): పీలేరు మండల ప్రజలను గజగజలాడించిన ఒంటరి ఏనుగు పులిచెర్ల మండలంలోకి ప్రవేశించినట్లు పీలేరు ఫారెస్టు అధికారులు తెలిపారు. శేషాచల అడవుల నుంచి వేరుపడిన ఒంటరి ఏనుగు గురువారం రాత్రి పీలేరు మండలం జాండ్ల, గూడరేవుపల్లె, బోడుమల్లువారిపల్లె, ఎర్రగుంటపల్లె పంచాయతీల్లో సంచరించిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఒంటరిగా ఉండడంతో అది ఎప్పుడు, ఎక్కడ, ఎటువంటి విధ్వంసం సృష్టిస్తుందోనని పీలేరు మండల ప్రజలు, పోలీసులు, ఫారెస్టు సిబ్బంది భయపడ్డారు. అయితే వారు భయపడినట్లు ఏమీ జరగకపోవడంతో వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. సాధారణంగా గుంపు నుంచిగానీ, సహచరి నుంచి విడిపోయిన ఏనుగులు చాలా ప్రమాదకరంగా ఉంటాయని, ఏ క్షణంలో ఎలా ప్రవర్తిస్తాయో ఊహించడం కష్టమని, అటువంటిది అది అత్యంత ప్రశాంతంగా తన గమనాన్ని సాగించడం కొత్తగా ఉందని వారు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి పీలేరు మండలం గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలోని తిరుపతి-మదనపల్లె రహదారి సమీప తోటల్లో తలదాచుకున్న ఏనుగు, శుక్రవారం రాత్రి రొంపిచెర్ల మండలం బండకిందపల్లె పంచాయతీ కమ్మోళ్లపల్లె వద్ద ఉన్న తోటల్లో కనిపించినట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో రొంపిచెర్ల, పీలేరు బీట్‌ల ఫారెస్టు సిబ్బంది అక్కడి నుంచి దాని పాదముద్రలను పరిశీలించారు. రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లు పంచాయతీ రామిరెడ్డిగారిపల్లె, గాడిదేటివారిపల్లె గ్రామ సమీపంలో పులిచెర్ల మండలంలోకి ప్రవేశించినట్లు నిర్ధారించారు. గాడిదేటివారిపల్లెకు చెందిన రైతు ఓబులేశు మామిడి తోటలో దాని పాదముద్రలు ఉండడంతో అది పులిచెర్ల మండలంలోకి వెళ్లిందని నిర్ధారించుకుని ఆ బీట్ సిబ్బందికి, ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), మే 31 (ఆంధ్రజ్యోతి): బాలల, కౌమార కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ చర్యలు చేపట్టాలని, జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో దేశవ్యాప్తంగా జూన్ 1 నుంచి 30వ వరకు చేపట్టనున్న బాలల, కౌమార దశ పిల్లల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమంపై కార్మికశాఖ, పోలీసు, విద్య, వైద్య తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్మికశాఖ అధికారి రంగరాజు జూన్ 1 నుండి 30 వరకు జిల్లాలో జరగబోయే బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాల గురించి పలు విషయాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ, వారి పునరావాసమే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ పనిచేయాలని సూచించారు. బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఈ ప్రచార కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు శాఖ వారు టాస్క్‌ఫోర్స్ కమిటీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. చైల్డ్‌లైన్ వారు ఎన్జీవోల సహకారంతో బాల కార్మిక వ్యవస్థ జిల్లాలో ఎక్కడెక్కడ ఉందో తెలియజేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ జిల్లా వివిధ పాఠశాలల్లో డ్రాపౌట్ అయిన విద్యార్థుల వివరాలు తెలియజేసి టాస్క్‌ఫోర్స్ కమిటీ పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖ ఆధ్వర్యంలో బాల, కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధం, నియంత్రణ) చట్టం 1986, సవరణ చట్టం-2016పై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా కార్మికశాఖ అధికారి రంగరాజు, పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

సహజ సంపద మాఫియామయం

- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజా ఉద్యమాలు
- సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వక్తల పిలుపు



సదస్సులో మాట్లాడుతున్న నీటి పారుదలశాఖ నిపుణుడు లక్ష్మీనారాయణ

రాయచోటిటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సహజ సంపద అయిన ఎర్రచందనం, మంగంపేట ముగ్గురాయి మాఫియామయమైందని, జిల్లాలో తాగు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని నీటి పారుదలశాఖ నిపుణుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రీతం కల్యాణ మండపంలో సీపీఐ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలైనా నేటికీ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న హంద్రీ-నీవా, గాలేరు- నగిరి ప్రాజెక్టులు పూర్తి కావడానికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హంద్రీ-నీవా పూర్తయితే జిల్లాలో లక్షా 50 వేల ఎకరాలు సాగవుతాయని, ప్రాజెక్టు పూర్తి చేయడంలో పాలకుల నిర్లక్ష్యాన్ని జిల్లా ప్రజలు ఎండగట్టాలని కోరారు. పీసీసీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయాలని, రవాణా వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు. టమోటా ఆధారిత పరిశ్రమలు, మామిడి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ మంగంపేట మైన్స్‌ను కొల్లగొట్టడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కడప-బెంగళూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయడంలో గతంలో వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జూన్ 23న జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త విశ్వేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేశ్, సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టన్ను రూ.10 వేలకు తక్కువ కాకుండా చూస్తాం

- మామిడి రైతులతో కుడా చైర్మన్ ముక్కా, ఎమ్మెల్యే శ్రీధర్
- రైతుల ఎదుటే కలెక్టర్‌తో చర్చించిన నాయకులు



మామిడి మండీలో రైతులతో కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్, తదితరులు

రైల్వేకోడూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): జ్యూస్ పరిశ్రమలకు టన్ను మామిడి కాయలను రూ.10 వేలకు తక్కువ కాకుండా చేస్తామని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్‌లు తెలిపారు. శనివారం రైల్వేకోడూరు మామిడి యార్డులో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి రైతులు నష్టపోకుండా జ్యూస్ పరిశ్రమలతో చర్చించి జ్యూస్‌కు పంపించే కాయలకు ధరలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిత్తూరు జ్యూస్ పరిశ్రమల యజమానులను పిలిపించి రైతులతో మాట్లాడిస్తామన్నారు. మార్కెట్ యార్డు కమిటీ అధ్యక్షుడు తిమ్మిశెట్టిపల్లె మణి, సభ్యులు ఎన్ఎస్ఆర్, జీజేఆర్, మున్వర్, వీరా మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో రోడ్లు సక్రమంగా లేవని, వర్షం పడితే ఇబ్బందిగా ఉందని, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. ప్రస్తుతం మామిడి రైతులు, వ్యాపారుల పరిస్థితి బాగోలేదని వాపోయారు. దీంతో కుడా చైర్మన్, ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడి కాయల ధరల విషయంగా తాము చర్చించి న్యాయం చేస్తామని, రోడ్లు తదితర వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండీలను పరిశీలించారు. రైతుల ఎదుట కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో ఫోన్‌లో మామిడి పరిస్థితిపై వివరించారు. స్పందించిన కలెక్టర్ జ్యూస్ పరిశ్రమల యజమానులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, కట్టా బాలాజీ, గిరి, ఉడుం శివారెడ్డి, పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న వ్యాన్ : ఒకరి మృతి



మృతి చెందిన బషీర్

రైల్వేకోడూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శాంతినగర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో లారీని వ్యాన్ ఢీకొనడంతో వ్యాన్ డ్రైవర్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని మైసూరివారిపల్లె పంచాయతీలో శాంతినగర్ బ్రిడ్జి వద్ద తిరుపతి నుంచి కడప వైపు వెళుతున్న లారీని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన మ్యాక్సీ వ్యాన్ ఢీకొంది. ప్రమాదంలో మ్యాక్సీ డ్రైవర్ బషీర్ (50) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వేకోడూరు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



బోల్తా పడ్డ మినీ వ్యాన్



గాయపడ్డ వారిని 108లో తరలిస్తున్న దృశ్యం

- ముగ్గురికి గాయాలు

సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం శివారులో శనివారం సిమెంటు పోల్స్, గ్రిల్స్ రవాణా చేస్తున్న మినీ లారీ అదుపు తప్పి బోల్తాపడడంతో నలుగురికి గాయాలయ్యాయి. వారిలో ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... కడప రామాంజనేయపురం నుంచి బద్వేలుకు శనివారం సిమెంట్ పోల్స్, గ్రిల్స్ రవాణా చేస్తున్న మినీ లారీ అదుపు తప్పి బోల్తా పడడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కూలీలు అబ్దుల్‌బర్, ఆర్‌బాచ్, అప్సర్ కడప నగరానికి చెందిన జింకా చంద్ర గాయాలపాలయ్యారు. వారిని మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చంద్ర (45) మృతి చెందాడు. చంద్ర బద్వేల్ గ్రామంలో తన సొంత స్థలం చుట్టూ సిమెంట్ పోల్స్ పాతడానికి వాహనంలో తీసుకెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఎస్ఐ మహమ్మద్ రఫీని వివరణ కోరగా కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

చెత్తకుప్పలో మందులు



2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మందులు

- 2026 వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నా...



చెత్తకుప్పలోఉన్న ప్రభుత్వ వైద్యశాల మందులు

నందలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం సమీపంలోని చెత్తకుప్పలో ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించిన మాత్రలు శనివారం దర్శనం ఇచ్చాయి. ఇందులో కాలం చెల్లిన మాత్రలతో పాటు 2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మాత్రలు కూడా ఉన్నాయి. ఇలా రోగులకు అందాల్సిన మాత్రలు చెత్తకుప్పల పాలు కావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి మాత్రలు పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సంఘటనపై ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శరత్‌కమల్‌ను వివరణ కోరగా ఆ మాత్రలు మా పీహెచ్‌సీకి సంబంధించినవి కావని తెలిపారు. అదేవిధంగా నందలూరు, నాగిరెడ్డిపల్లెకు సంబంధించిన సిబ్బందిని పూర్తిగా విచారించగా ఆ మందులు తమవి కావని స్పష్టంగా తెలియజేశారని అన్నారు. మరి ఆ మాత్రలు ఎక్కడి నుంచి అక్కడికి వచ్చాయో దేవుడికే తెలియాలి.

పోలీసుల అదుపులో బిహారీలు

బంగారు మెరుగుపెడతామని అపహరణ



బిహారీలను కట్టేసిన స్థానికులు

సుండుపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): సుండుపల్లె పోలీసులు బిహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు తెలిపారు. శనివారం మండలంలోని పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీ మాన్యంవారిపల్లెకు చెందిన నరసింహారెడ్డి ఇంట్లోకి వెళ్లి బంగారం మెరుగు పెడతాం అని కోరగా వాళ్లు నిరాకరించారు. పక్క ఇంట్లో నాగిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టి దొంగతనం చేస్తుండగా శబ్దం రావడంతో వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. అలాగే కుర్వపల్లిలోని కామిని వెంకట్రమణ కొడుకురమేశ్ ఇంట్లో బొట్టు చైను మెరుగుపెడతాం అని తీసుకుని ఒక ద్రావణంలో అద్ది బంగారాన్ని ఆ ద్రావణంలో కరిగించుకొని నకిలీ బంగారం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. కాగా వీళ్లు శుక్రవారం కూడా సానిపాయిలో మూడు ఇళ్లలో దొంగతనం చేసి బంగారు, నగదు కాజేసినట్లు సమాచారం. అజ్ఞాత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని స్థానికులు, గ్రామస్తులు సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రచారం చేశారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా విచారిస్తున్నట్లు తెలిపారు.

రైలుకింద పడి ఏఎస్ఐ ఆత్మహత్య

కడప క్రైం/సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-కనుమలోపల్లె రైల్వేస్టేషన్ల మధ్య ఓ ఏఎస్ఐ గూడ్సు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు కడప రైల్వేపోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా చక్రాయపేటలోని కల్లూరుపల్లె తాండాకు చెందిన ముక్కె పురుషోత్తంనాయక్ (53) కడప పీసీఆర్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన కడప ఆర్టీసీ కాలనీలోని వాసుదేవరెడ్డినగర్‌లో నివాసం ఉంటున్నాడు. తెల్లవారుజామున ఇంటి నుండి బయటికి వచ్చాడని, అక్కడ నుండి కనుమలోపల్లె వెళ్లి ఉదయం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. రైల్వే డిప్యూటీ స్టేషను మాస్టరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఈయన కుమారుడు కడప ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఏఎస్ఐ పురుషోత్తంనాయక్ ఆత్మహత్యకు అతని అనారోగ్య సమస్యలా, లేక విధుల్లో వత్తిడి కారణమా, మరే ఇతర కారణమా అన్న విషయం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఏఎస్ఐ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయనున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి...


సంఘటనాస్థలి వద్ద మృతదేహం

వల్లూరు, మే 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గంగాయపల్లె రైల్వేస్టేషన్‌లో శనివారం ఉదయం 10గంటలకు హుబ్లీ రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. శనివారం ఉదయం తిరుపతి నుంచి హుబ్లీ రైలులో ప్రయాణం చేసి గంగాయపల్లె రైల్వేస్టేషను వద్ద దిగాడని, రైలు కదిలిన వెంటనే ఆ రైలు కిందనే పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి వయసు సుమారు 45 నుంచి 50సంవతసరాల వరకు ఉంటుందని, కుడి ఛాతీపైన నల్లటి పుట్టుమచ్చ, ఎడమ చెంపపై నల్లటి పుట్టుమచ్చ ఉన్నాయన్నారు. నిలువు గీతల షర్టు, కాకి రంగు నైట్‌ప్యాంటు ధరించాడన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వెంటనే కడప రైల్వేపోలీసు 9440900811 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఐదుగురు గంజాయి విక్రేతల అరెస్టు

- మూడు కిలోల గంజాయి, బైకు స్వాధీనం
- కడప ఎక్సైజ్ సీఐ

కడప క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రవీంద్ర నగర్‌లోని బ్రిడ్జి వద్ద గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు కడప ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ క్రిష్ణకుమార్ తెలిపారు. కడప నగరం చిన్నచౌకులోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ నీలకంఠేశ్వర్‌రెడ్డితో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. రవీంద్రనగర్‌కు చెందిన పటాన్ బిలాల్ అహ్మద్‌ఖాన్ కూలీ పనులు చేసుకుంటూండేవాడని, పనులతో పాటు ఒడిస్సా రాష్ట్రం నుండి గంజాయి రవాణా చేస్తూ మరో నలుగురి ద్వారా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతను ఒడిస్సా రాష్ట్రంలోని గులుకూరులో 15 కేజీల గంజాయి రవాణా చేస్తూ అక్కడ పోలీసులకు పట్టుబడడంతో అక్కడ 2022లో కేసు నమోదైనట్లు తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి వాటిని వంద గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి కడప టీ షాపుల్లో పని చేస్తున్న మాస్టర్ మహబూబ్‌బాషా, సయ్యద్ షేక్ అర్షద్, అలాగే ఏసీ మెకానిక్‌గా పని చేస్తున్న సయ్యద్‌మహ్మద్ ఉమర్, అలాగే వస్త్రదుకాణంలో పని చేస్తున్న షేక్ మహ్మద్‌రఫీ కలిసి వంద గ్రాములు గంజాయిని రూ.600కు అమ్మి సొమ్ము చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన వారికి నేరచరిత్ర ఉందని, వీరిలో మహ్మద్‌రఫీ 10.5 కేజీల గంజాయి విక్రయిస్తున్న సమయంలో కడప టూటౌన్ పోలీసులు గత ఏడాది అరెస్టు చేశారన్నారు. అరెస్టయిన వీరి నుంచి 3 కేజీల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను రిమాండుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐలు మహేంద్ర, నరసింహారావు. సతీష్, సిబ్బందిని సీఐ అభినందించారు.

కరెంటు స్తంభం పైనుంచి జారి పడి లైన్‌మన్‌కు గాయాలు

పెద్దతిప్పసముద్రం, మే 31(ఆంధ్రజ్యోతి): పీటీఎం మండలం కందుకూరు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ (జేఎల్ఎం, జూనియర్ లైన్‌మెన్)గా పని చేస్తున్న బాలకృష్ణ కరెంటు స్తంభంపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాలివాన బీభత్సానికి శుక్రవారం రాత్రి మండలంలోని పలు చోట్ల కరెంటు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో భాగంగా శనివారం తెల్లవారుజామున జేఎల్ఎం బాలకృష్ణ తోటి సిబ్బందితో కలసి నడింపల్లె వద్ద కరెంటు స్తంభం ఎక్కాడు. కాలు జారడంతో స్తంభం పైనుంచి పడిపోయి గాయపడ్డాడు. తోటి సిబ్బంది హుటాహుటిన అతడిని మదనపల్లెలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు ట్రాన్స్‌కో ఏఈ గిరిధర్ తెలిపారు.

ఆగిన లారీని ఢీకొన్న కారు : ఒకరి మృతి


క్రేన్‌తో కారును తొలగిస్తున్న దృశ్యం

ఖాజీపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-కర్నూలు జాతీయ రహదారిలోని నందిపాడు సమీపంలో ఆగిన లారీని ఢీకొన్న కారు సంఘటనలో బి.లక్ష్మీప్రసన్న (45) మృతిచెందింది. స్థానికుల కథనం మేరకు హైదరాబాదు నుండి అరుణాచలం వెళ్లేందుకు వెళుతుండగా నందిపాడు సమీపంలోకి రాగానే లారీని ఢీకొనడంతో లక్ష్మీప్రసన్నకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది. మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించినట్లు వారి కుటుంబీకులు తెలిపారు.

పంట పండింది

- రబీ దిగుబడులు ఆశాజనకం
- గిట్టుబాటు ధరలేక వేరుశనగ రైతుల్లో ఆందోళన

మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. కానీ గిట్టుబాటు ధర లేకే రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాదని వాపోతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.


ఆరబెట్టేందుకు రోడ్డు మీద కుప్పగా పోసిన చెనక్కాయలు

దువ్వూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో అటు ఖరీఫ్‌తో పాటు రబీలో కూడా వేరుశనగ పంట వేసేందుకు రైతులు మక్కువ చూపుతారు. రబీలో మండల వ్యాప్తంగా ఈ-క్రాప్ చేసిన మేరకు 426 ఎకరాల్లో సాగైనట్లు మండల వ్యవసాయ శాఖ తెలుపుతోంది. కానీ పొలాల మీదకు వెళ్లి లెక్కలు వేస్తే సరాసరి 700ఎకరాల మేర సాగైనట్లు తెలుస్తోంది. దువ్వూరుతో పాటు మైదుకూరు, ఖాజీపేట, చాపాడు, రాజుపాళెం మండలాల్లో కూడా వేరుశనగ సాగు చేశారు. ఎకరాలో పంట సాగుకు రూ.50 వేల దాకా పెట్టుబడుల కింద వెచ్చించారు. చేతికందిన పంటను ఉడుపుకునేసరికి 50 వేలు ఖర్చు దాటుతోందని రైతులు అంటున్నారు. పంట ఆశాజనకంగా కనపడుతుండడంతో దిగుబడులు పుష్కలంగా అందాయి. ఎకరాకు 40 నుంచి 50 మూటల కాయలు అందుతున్నాయి.

నిరాశ పరుస్తున్న ధరలు

దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయే కానీ ధరలు రైతులను నిరాశ పరుస్తున్నాయి. మూట (44 కేజీలు) రూ.2 వేల నుంచి రూ.2,300 ధర పలుకుతున్నాయి. కిందటి ఏడాది ఇదే బస్తా ధర రూ.3 వేలు ధర పలికింది. ఎకరాలో పండిన పంటలో రూ.25 వేలు దాకా అదనంగా రావాల్సిన ఆదాయాన్ని రైతులు కోల్పోతున్నారు.

వేరుశనగ పట్ల తగ్గుతున్న ఆసక్తి

వేరుశనగ సాగు పట్ల రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. గడిచిన నాలుగేళ్లలో సాగైన విస్తీర్ణాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. 2021-22 సంవత్సరంలో మండల వ్యాప్తంగా 1657 ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు. 2022-23లో 1688 ఎకరాలు, 2023-24లో 492 ఎకరాల్లో, 2024-25లో 426 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. వేరుశనగకు బదులు మినుము సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు.

ఖర్చులు పెరిగాయి..



నాలుగు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశాను. ఎకరాకు రూ.55వేల నుంచి రూ.60 వేల దాకా పెట్టుబడులయ్యాయి. అదే మినుము, జొన్న లాంటి పంటలకు పెట్టుబడులు తక్కువ. చెనక్కాయలు బాగా పండితే కొద్దో గొప్పో లాభాలు వస్తున్నాయి. దీంతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటల సాగుకు మొగ్గుచూపుతున్నాం.

- కొండారెడ్డి, వేరుశనగ రైతు, గుడిపాడు

ఎస్.ఉప్పలపాడును అత్యున్నత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష

- వందశాతం అక్షరాస్యత సాధించాలి : కలెక్టర్


ఎస్.ఉప్పలపాడు గ్రామ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశంలో కాకుండా దేశంలో సాలెవారి ఉప్పలపాడును అత్యున్నత గ్రామంగా తీర్చిదిద్దాలని తన ఆకాంక్షగా అని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. శనివారం సాయంత్రం ఆర్డీవో సాయిశ్రీ, అన్ని శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని సందర్శించారు. ముందుగా ఆదర్శ గ్రామమైన ఎస్.ఉప్పలపాడులో మాయలూరి పార్వతి, రామక్రిష్ణారెడ్డి విద్యానికేతన్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు వివిధ సమస్యలపై విన్నవించారు. వృద్ధాప్య పింఛన్లు అందుకున్నారా అని పింఛనుదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెండు జాబ్‌కార్డులకు సంబంధించి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని గవిని వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి ఇంటిలో అభివృద్ధి ముఖ్యమన్నారు. ప్రతి ఇంటిలో చదువుకోవాలని, ఇండ్లు నిర్మించుకుని ఫ్రిజ్, ఏసీ, ఇంటర్నెట్ ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని అనుకుంటారన్నారు. కలిసికట్టుగా గ్రామంలో ఈస్థాయికి గ్రామాన్ని తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాల మేరకు ఎస్.ఉప్పలపాడు గ్రామంలో సందర్శించామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీ4 విధానం అమలులో ఉందన్నారు. ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్, గ్రామస్థులైన రామమనోహర్‌రెడ్డి స్వగ్రామాన్ని మరచిపోకుండా దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆస్తి ఉన్నవారు ప్రతి పేదవారికి సహకారం అందించాలని, అప్పుడే గ్రామం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం తుంగభద్ర హెచ్ఎల్‌సీ మాజీ ఛైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరి విజయానంద్, రామమనోహర్‌రెడ్డి గ్రామాన్ని 2015లో దత్తత తీసుకున్నారన్నారు. 2019లో ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని ఆదర్శగ్రామంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీ మాట్లాడుతూ గ్రామంలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జి.రాజ్యలక్ష్మి, పంచాయతీరాజ్ అధికారులు శ్యాంసుందర్‌రాజు, డీఈ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో సైదున్నీసా, విద్యుత్ అధికారి రాజగోపాల్, తహసీల్దారు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు వీపీ ఓబుళరెడ్డి, ఎంబీ ప్రసాద్‌రెడ్డి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

సీకేదిన్నె, మే 31 (ఆంధ్రజ్యోతి): రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూనెగింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ మంగేష్‌దుబే తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం చింతకొమ్మదిన్నె మండలంలోని నాగిరెడ్డిపల్లె రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడటం ద్వారా వారికి నూతన సాంకేతిక పరిజ్ఞానం లభించడంతోపాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. రైతులకు సమాచారం అందించేందుకు దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం పథకాలపై అవగాహన అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని, వర్షపునీటిని జాగ్రత్తపరచుకునేలాగా రైతులు లోతు దుక్కులు, నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆత్మా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో నేల సమతుల్యతను కాపాడే విధంగా ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గుచూపాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయిమహేశ్వరి, సురేష్‌కుమార్‌రెడ్డి, ఉద్యానశాస్త్రవేత్త జ్యోతిర్మయి, ఏవో ఈశ్వర్‌రెడ్డి, శైలజ, చంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'చలో సిద్ధేశ్వరం' తరలిన మహిళా రైతులు

రాజుపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్లాల దేవస్థానం నుంచి చలో సిద్ధేశ్వరం' కార్యక్రమానికి మహిళా రైతులు భారీగా తరలివెళ్లారు. శనివారం ఉదయం సంగమేశ్వరం వెళ్లేందుకు రాజుపాళెం మండలం నుంచి సుమారు 120 మంది భారతీయ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సహదేవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జనార్థన్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్సుల్లో బయల్దేరారు. సిద్ధేశ్వరం అలుగు శంకుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా ప్రజా బహిరంగసభకు తరలివెళ్లారు.


చలో సిద్ధేశ్వరంకు బయలుదేరిన మహిళా రైతులు

కొట్టి, బెదిరించిన ఘనటలో ముగ్గురిపై కేసు నమోదు

పులివెందుల, మే 31 (ఆంధ్రజ్యోతి): బెదిరించిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విష్ణు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు... పులివెందులలో మే 29వ తేదీ రాత్రి 7.30గంటల ప్రాంతంలో పంచాయతీ రాజ్ శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గంగనపల్లె రెడ్డిరాజు ఇంటికి వెళ్తున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం సమీపంలోకి రాగానే మనోజ్‌కుమార్‌రెడ్డి, దేశాయ్‌రెడ్డి, సాతుపాటి శ్రీనులు అడ్డగించి కొట్టి బెదిరించినట్లు రెడ్డిరాజు తెలిపారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రొద్దుటూరు అభివృద్ధిపై మంత్రితో చర్చ



ప్రొద్దుటూరు, మే 31(ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చర్చించారు. శనివారం కామనూరులోని ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి టీడీపీ కార్యకర్తలతో మాటామంతి జరిపారు. అనంతరం ప్రొద్దుటూరు పట్టణంనెహ్రూ రోడ్డులోని టీడీపీ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌కు మాజీ జడ్పీటీసీ సభ్యుడు తోట మహేశ్వర రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, తదితరులు వున్నారు.

మహాభారత యజ్ఞానికి భారీ జనం


తపస్సు మాను ఎక్కుతున్న అర్జునుడు

చిన్నమండెం, మే 31(ఆంధ్రజ్యోతి): మహాభారత యజ్ఞంలో అర్జునుడు తపస్సు మాను ఎక్కే కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చారు. మల్లూరులో 12వ పంచమ వేద మహాభారత యజ్ఞంలో అర్జునుడు ఆవుల మల్లింపు, తపస్సుమాను ఎక్కే సమయంలో ప్రజల మీద చల్లే ఫలహారాల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

14 ఏళ్ళ నాటి కడప లిక్కర్ సిండికేట్ కేసు..
ఏడుగురు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు విముక్తి

కలికిరి, మే 31 (ఆంధ్రజ్యోతి): దాదాపు 14 ఏళ్ళ క్రితం కడప జిల్లాను కుదిపేసిన లిక్కర్ సిండికేట్ కేసులో విచారణను ఎదుర్కొంటున్న జిల్లాలో పనిచేసిన ఏడుగురు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు ఎట్టకేలకు విముక్తి లభించింది. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో 2010-11 మధ్య కడప జిల్లాలో వెలుగు చూసిన లిక్కర్ సిండికేట్ కేసును ఏసీబీ విచారించింది. ఇందులో ఏడుగురు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల పాత్ర వున్నట్లు ఏసీబీ 2012 నవంబరు 12న ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. వీరంతా కుట్రపూరితంగా లిక్కర్ సిండికేట్‌ను నడిపించడానికి క్రిమినల్ చర్యలకు పాల్పడ్డట్లు ఆరోపించారు. ఈ నివేదికను అనుసరించి క్రిమినల్ దుష్ప్రవర్తనతో వ్యవహరించిన ఏడుగురిపై విచారణ కోసం కేసును టీడీపీ (ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్)ని ప్రభుత్వం ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించింది. అప్పట్లో కడప ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ (ప్రస్తుతం తిరుపతి ఏపీఎస్‌బీసీఎల్ డిపో) ఎస్.తిరుపతయ్యతో పాటు ఇతర ఇన్‌స్పెక్టర్లు వరుసగా డి.నాగభూషణం (కోడూరు ప్రస్తుతం రిటైర్డు), ఎల్.రంగా రెడ్డి (జమ్మల మడుగు ప్రస్తుతం గుంటూరు ఎస్ఈబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్), కె.సహదేవ (ఎర్రగుంట్ల, ప్రస్తుతం పుట్టపర్తి), ఎం.రాధాకృష్ణ (మైదుకూరు ప్రస్తుతం మార్కాపురంఏపీఎస్‌బీసీఎల్ డిపో), ఎస్.విజయకుమార్ (మైదుకూరు, ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్ఈబీ డీటీఎఫ్ నంద్యాల), ఎన్.సుభాషిణి (పులివెందుల ఎస్ఐ, ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టరు ప్రస్తుతం ప్రొద్దుటూరు ఏపీఎస్‌బీసీఎల్ డిపో ఇన్‌స్పెక్టరు)లు ట్రిబ్యునల్ ముందు తమ వైపు వాదనలను వినిపించారు. వీరి వాదనలతో ఏకీభవించని ప్రభుత్వం అనంతరం ఈ కేసును విచారణ కమిషనుకు అప్పగించింది. కమిషన్ మెంబరుగా కె.వెంకటరామి రెడ్డిని 2023 మే 12న ప్రభుత్వం విచారణ కోసం నియమించింది. విచారణ కమిషన్‌కు సహాయకారిగా అడ్వకేటు వి.వి.ఎస్.ఆర్. కృష్ణా రెడ్డిని ప్రెజెంటింగ్ అధికారిగా కూడా ఏర్పాటు చేసింది. సుదీర్ఘ విచారణల తరువాత ఏడుగురు ఇన్‌స్పెక్టర్ల వాదనలతో ఏకీభవించిన కమిషన్ వీరిపై నమోదయిన అభియోగాలేవీ నిరూపణ కానందున తదుపరి చర్యలను ఉపసంహరించాల్సిందిగా సిఫారసు చేసింది. మొత్తం పూర్వాపరాలను పరిశీలించిన ప్రభుత్వం వచ్చిన అభియోగాల నుంచి విముక్తి కలిగిస్తూ రెవెన్యూ శాఖ (విజిలెన్స్) ముఖ్య కార్యదర్శి ముకేష్‌కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు.

గండికోట నుంచి సీబీఆర్‌కు నీరు విడుదల

లింగాల, మే 31 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)కు ఎత్తిపోతల ద్వారా విడుదల చేసిన నీరు శనివారం ప్రాజెక్టులోకి చేరింది. సోమవారం గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయగా మార్గ మధ్యలో ఎత్తిపోతల పథకాల చెరువులను నింపుకొంటూ రావడంతో శనివారం సీబీఆర్‌లోకి 450క్యూసెక్కుల నీరు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 4.6టీఎంసీల నీరునిల్వ ఉంది. రెండు మోటర్ల ద్వారా గండికోట నుంచి 1000క్యూసెక్కుల నీటిని సీబీఆర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు.


నేటి నుంచి బాల కార్మికులపై ప్రత్యేక తనిఖీలు

కడప(వినాయకనగర్), మే 31(ఆంధ్రజ్యోతి): పలు రకాల వ్యవస్థల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించేందుకు ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కార్మికశాఖ ఉప కమిషనర్ శ్రీకాంత్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, మెకానిక్ షాపులు, వెల్డింగ్ షాపుల్లో బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరన్నారు. కార్మికశాఖ చట్టాలకు వ్యతిరేకంగా ఎక్కడైనా బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ శ్రీనివాస్



కడప ఎడ్యుకేషన్,మే 31 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్‌గా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ పోస్టుతో పాటు కడపలోని వైవీయూ హాస్టళ్ల (బాలురు, బాలికలు) చీఫ్ వార్డన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇది వరకు ప్రిన్సిపాల్, వసతి గృహాల చీఫ్ వార్డన్‌గా పనిచేసిన ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.



వెంటనే కావలెను
కడప ఎన్‌జీఓ కాలనీలో ఉన్న ఫిట్ లైఫ్ లేడీస్ జిమ్ నందు లేడీ ట్రైనర్, లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. విద్యార్హత : ఇంటర్ లేదా డిగ్రీ, నేరుగా వచ్చి సంప్రదించగలరు. సెల్ : 80992 37117
Ajc-233358

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్‌పేమెంట్ చేయబడును. (రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237577

CHANGE OF NAME
I, SHAIK SHAHIDA W/o SHAIK BASHA (Old name) Residing at D.No : 4-130-1, Sarva khan peta, Khajipeta Mandal, YSR Kadapa District, A.P, hearby declare that I have changed my Name as SHAIK SHAHIDA BEGUM W/o SHAIK BASHA (New name)
AJC-233623

WANTED
★ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ని, పిల్లలను చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు కావలెను. ఏజెంట్స్ కూడా కావలెను. జీతం: 15k, ఏజెంట్ కమీషన్ : 5k. ఫోన్: 8977517749 AJH-6753

CHANGE OF SURNAME
I DUDEKULA CHAMBANI JAFFAR [OLD NAME] S/o DUDEKULA CHAMBANI HUSSAIN, D.No. 7/3737-2, SRINIVASA NAGAR, PRODDATUR - 516360 HAVE CHANGES MY NAME FROM DUDEKULA CHAMBANI JAFFAR [OLD NAME] TO CHEMMANI JAFFAR [NEW NAME]. HENCE FORTH I MAY CALLED AS CHEMMANI JAFFAR FOR ALL PURPOSES.
AJC-233789

UTI MUTUAL FUND
ప్రతినెల రూ.18,000 6 అద్భుత పథకాలు 60నెలలు @ Nearly రూ. 16,70,000 To రూ.17,80,000! పథకాల ROM OD కొరకు 98660 99827, 95152 88917
Ajc-233991

HOUSE FOR SALE
DUPLEX HOUSE - 3 BHK. SBI COLONY, KADAPA CONTACT CELL : 91779 10354
AJC-233748

బోర్ పాయింట్ చూడబడును
జై గురుదత్త, కె.వి.రమణ, M.Sc., (Geologist) భూగర్భజల పరిశోధన, బోర్ పాయింట్ చూడబడును. సెల్ నెంబర్ : 63023 28007
Ajc-233881

CHANGE OF SURNAME
I, DAARI SUBRAMANYAM (Old name), D.No. 15/19-B, Gangarajupodu Village, V.P.R.Kandrika Post, Rly Kodur Mandal, Annamayya Dist, A.P., hearby changed my Surname as DASARI SUBRAMANYAM (New name), S/o. DASARI JAYARAGHAVAIAH. For the purpose of correction of wrong entries occurred in my Wife's DASARI LEELAVATHI passport and Education certificates.
AJC-233898

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రభుత్వ భూమి ఆక్రమణ

సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని టక్కోలిలో సర్వేనంబరు 523/1లో 30 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించాడు. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు తెలిపారు. తహసీల్దారు తిరుమలబాబును వివరణ కోరగా ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వ్యక్తిని పత్రాలు తీసుకుని రమ్మన్నామని, వాటిని పరిశీలించే వరకు ఎటువంటి పనులు చేయకూడదని తెలిపామన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి

ఓబులవారిపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారిణి మల్లిక తెలిపారు. ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం, హైదరాబాదులోని భారత నూనెగింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల బృందం శనివారం మండలంలోని ముక్కావారిపల్లె, కొర్లకుంట గ్రామాల్లో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. హార్టికల్చర్ అధికారి భాస్కర్, ముక్కావారిపల్లె సర్పంచ్ ఎర్రబాపు రవిశంకర్‌రెడ్డి, ఉద్యానవన, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

పెనగలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నారాయణనెల్లూరు గ్రామంలో నిరుపేదలకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొత్తపల్లి కళాచంద్ర శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈనెల 27 నుంచి 29 వరకు కడపలో జరిగిన మహానాడు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

పుల్లంపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రెడ్డిపల్లె హరిజనవాడకు చెందిన బొమ్మవరం వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి శనివారం తెలుగుదేశంపార్టీ బీసీ నాయకులు రొంపిచెర్ల మురళి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. గ్రామంలో మృతిచెందిన కుటుంబాలకు తెదేపా నాయకులు మురళి ఆర్థికసాయం అందిస్తున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

రామాపురం, మే31(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటిటౌన్ ఆధ్వర్యంలో గాలివీడు మండలం నూలివీడు గ్రామం ఆవులరెడ్డిగారిపల్లె వాసి కీర్తిశేషులు దేరంగుల రామక్రిష్ణ జ్ఞాపకార్థం ఆయన భార్య సుజాత, కుమార్తె దేరంగుల చైత్రశ్రీ ఆర్థిక సహాయంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం నిర్వహించినట్లు అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. దాతలు మాట్లాడుతూ అన్నదానం పుణ్యకార్యమన్నారు.

ఆజాంబాషాకు అభినందన

రామాపురం, మే31(ఆంధ్రజ్యోతి): కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి వెళ్లే టీడీపీ నాయకులు, కార్యకర్తలకు గువ్వలచెరువు వద్ద ఏర్పాటు చేసిన భోజన వసతి కార్యక్రమ విజయవంతంలో పాలుపంచుకున్న గువ్వలచెరువు టీడీపీ నేత ఆజాంబాషాను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. శనివారం ఆయన గువ్వలచెరువు వద్ద నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ భోజన పనులు విజయవంతం చేసినందుకు మండల టీడీపీ నేతలు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు ఆలోచనలు చారిత్రాత్మకం

● మహానాడుతో అభివృద్ధికి బాటలు ● టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు





సుండుపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జగన్‌మోహన్‌రాజు.... రాయచోటి: పింఛను పంపిణీ చేస్తున్న గాజుల ఖాదర్‌బాషా

సుండుపల్లె, మే31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలు ఎంతో దోహదపడతాయని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మహానాడు విజయవంతం అయిన సందర్భంగా శనివారం సుండుపల్లె మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో జరిగిన మహానాడుతో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సీఎం భరోసా కల్పించారన్నారు. పార్టీలు ఫిరాయించి వచ్చిన వారు పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులపైన పెత్తనం చేయాలంటే కుదరదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో కబ్జాలు, భూదందాలు, బెదిరింపులకు పాల్పడిన వారిని వదిలేది లేదన్నారు. రాజంపేట నియోజకవర్గం నుంచి కనీవినీ ఎరుగని రీతిలో మహానాడుకు స్వచ్ఛందంగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వినాయకనగర్‌లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని, వైసీపీ నాయకుల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, టీడీపీ నాయకులు ప్రసాద్‌రాజు, శివరాంనాయుడు, బెల్లాల రమణయ్య, మేకల మహబూబ్‌బాషా, మోహన్‌బాబునాయుడు, చంద్రమౌళి, సుబ్బరాము, జనసేన నాయకులు రాజా పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలను గౌరవించాలి

తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న జగన్‌మోహన్‌రాజుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో సుండుపల్లె మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు విజయవంతం చేయడం సంతోషదాయకమన్నారు.

పేదలకు కూటమి ప్రభుత్వం అండ

రాయచోటిటౌన్, మే31(ఆంధ్రజ్యోతి): పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా అన్నారు. శనివారం ఆయన రాయచోటి పట్టణంలోని మార్కెట్‌వీధి, వీరభద్రాలయం వీధి, బిరాన్‌సాహెబ్‌వీధి తదితర ప్రాంతాల్లో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుడా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. చంద్రబాబు ప్రజాసంక్షేమమే పరమావధిగా రోజుకు 18 గంటలు పనిచేస్తుంటే గత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కే అంకితమయ్యారని ఎద్దేవా చేశారు.

లక్ష్యాలను అధిగమించిన మేనేజర్ శ్రీనివాసన్

● ఏపీజీబీ రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్ స్వారో

పుల్లంపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో 4 పారామీటర్లు అధికమించిన బ్రాంచ్ ఒక పుల్లంపేట అని బ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడంలో శ్రీనివాసన్ ఒక్కరికే సాధ్యపడిందని ఏపీజీబీ రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్ స్వారో కొనియాడారు. పుల్లంపేట ఏపీజీబీ సీనియర్ మేనేజర్ శ్రీనివాసన్ పదవి విరమణ సందర్భంగా పుల్లంపేటలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మూడేళ్ల కాలంలో రూ.170 కోట్ల టర్నోవర్ సాధించిన బ్రాంచ్ పుల్లంపేట శాఖ అని, శ్రీనివాసన్ సేవలు మరువలేనివన్నారు. విశిష్ట అతిథిగా వచ్చిన శ్రీనివాసన్ చిన్ననాటి మిత్రుడు పుల్లంపేట ఎంఈవో చక్రధర్‌రాజు మాట్లాడుతూ కస్టమర్‌లే దేవుళ్లుగా భావించి బ్యాంకు అభివృద్ధి చేసి మేనేజర్‌గా ఎంతో సాధించిన శ్రీనివాసన్ అందరికి ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. రాజంపేట సీనియర్ బ్యాంకు మేనేజర్ భాస్కర్‌రెడ్డి, పుల్లంపేట నూతన బ్యాంకు మేనేజర్ పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్‌బీవీడీ సభ కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, సినీ యాక్టర్ మోహన్‌రావు, ఆర్‌ఐపీఈ భానుమూర్తిరాజు పాల్గొన్నారు.

4 నుంచి యల్లమ్మ తిరునాళ్లు

లక్కిరెడ్డిపల్లె, మే31(ఆంధ్రజ్యోతి): యల్లమ్మ తిరునాళ్లు ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి రమేశ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టినట్లు వారు తెలిపారు. 4న అమ్మవారికి అభిషేకం, పూజలు, అలంకరణ, అన్నదానం, రాత్రికి చాందినీ బండ్ల ఊరేగింపు, హరికథ, కాలక్షేపం ఉంటుందన్నారు. 5న అమ్మవారికి బోనాల సమర్పణ, నిండు తిరునాళ్లతో జాతర ముగుస్తుందన్నారు.

నేడు మెగా వైద్య శిబిరం

రైల్వేకోడూరు, మే 31(ఆంధ్రజ్యోతి): వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సిల్వర్‌బెల్స్ హైస్కూలు ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లు వరకు పొడిగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎర్రగుంట్ల/ కొండాపురం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-విశాఖపట్నం మధ్య నడిచే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు (ట్రైన్ నెంబర్18521/18522) ను జూన్2 నుంచి గుంతకల్లు వరకు పొడి గించినట్లు ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సూపరిం టెండెంట్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కడప నుంచి గుంతకల్లు వరకు ఈ ట్రైన్‌ను స్పెషల్ ట్రైన్ (నెంబర్ 07521 /07522) గా ట్రీట్ చేస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు జారీచేసింది. విశాఖపట్నం నుంచి కడపకు ఉదయం 7.45 గంటలకు చే రుకుని ఎర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి మీదుగా గుంతకల్లుకు ఉద యం 11.15కు చేరుతుంది. తిరిగి గుంతకల్లులో మధ్యాహ్నం 1.30కి బయలుదేరి కడపకు సా యంత్రం 5.15కు చేరుకుంటుంది. అక్కడి నుంచి విశాఖపట్నం వెళుతుంది. గతంలో కడప-కొండాపురం మధ్య ఖాళీగా వెళ్లే ఈ రైలుకు ఎర్రగుంట్ల, కొండాపురం రైల్వేస్టేషన్‌లలో స్టాపింగ్ ఇవ్వాలని 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాలు ప్రచురించింది. అంతేకాకుండా స్టాపింగ్ కోసం ప్రజాప్రతినిధులు, పలు ప్రజా సంఘాలు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తె చ్చారు. దీంతో ఈ రైలును కడప నుంచి గుం తకల్లు వరకు పొడిగించడంతో పాటు ఎర్ర గుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు రైల్వేస్టేషన్‌లలో స్టాపింగ్ ఇస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోకేశ్ ప్రతిపాదించిన ఆరు శాసనాలు రాష్ట్ర భవిష్యత్తు కోసమే

రాయచోటిటౌన్, మే31(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రతిపాదించిన ఆరు శాసనాలు రాష్ట్ర భవిష్యత్తు కోసమేనని ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జీ. నాగేంద్రనాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన తెలుగు యువత రాష్ట్ర నాయకులు కర్నాటి అమర్‌నాథరెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'తెలుగుజాతి విశ్వఖ్యాతి, యువగళం, స్త్రీశక్తి, పేదల సేవల్లో సోషల్ రీఇంజనీరింగ్, అన్నదాతకు అండగా, కార్యకర్తలే అధినేత' అనే ఆరు శాసనాలను సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అనుభవం, యువనేత నారా లోకేశ్ సంకల్పంతో ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు.

సమాజ సేవలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

రైల్వేకోడూరు, మే 31(ఆంధ్రజ్యోతి): సమాజసేవలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందంజలో ఉందని సంస్థ అధ్యక్షుడు కీర్తిపాటి ప్రసాద్‌వర్మ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని పెన్షనర్ల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో బాడీఫ్రీజర్ ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాలకు పంపించామన్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. అనంతరం రైల్వేకోడూరు ఉద్యాన పరిశోధన స్థానం సలహా మండలి సభ్యుడు ఉంగరాల క్రిష్ణను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మానవత సంస్థ కో- చైర్మన్ టి. వెంకటరమణ, కన్వీనర్ సీ. నాగేంద్ర, మల్లి, వెంకటేష్, కె.బాలక్రిష్ణంరాజు,లక్ష్మీకుమార్, మునిక్రిష్ణ, మోహన్‌రాజు, శివరాజు, రవి, సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి: డీహెచ్‌పీఎస్

రాయచోటిటౌన్, మే31(ఆంధ్రజ్యోతి): దళితుడు దారా వెంకట్రమణపై రెవెన్యూ అధికారుల ఎదుటనే కుల దూషణకు పాల్పడిన పుల్లారెడ్డిగారి సుబ్బారెడ్డిపై తక్షణం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన రాయచోటి పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో దారా వెంకట్రమణ కుటుంబ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ గాలివీడు మండలం చీమలచెరువుపల్లి పంచాయతీ కడపవాండ్లపల్లెకు చెందిన దారా వెంకట్రమణకు తన తండ్రి ద్వారా సర్వే నెంబర్ 972/3లో 3 ఎకరాలా 16 సెంట్లు భూ మి సంక్రమించిందన్నారు. ఇందులో మామిడి చెట్లు పెంచుకున్నాడన్నారు. అయితే తన భూమికి పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో కూడా 20 మామిడి మొక్కలను నాటుకొని 30 సంవత్సరాలుగా సాగులో ఉంటున్నాడన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన పుల్లారెడ్డిగారి సుబ్బారెడ్డి ఆ భూమిని ఆక్రమించుకోవడానికి కుట్రపన్ని వెంకట్రమణ గ్రామాంలో లేని సమయంలో అందులో బోరు వేశాడన్నారు. కావున కలెక్టర్ స్పందించి ఆ భూమి దళితులకే అప్పజెప్పే విధంగా చర్యలు తీసుకుని, సుబ్బారెడ్డిపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు.

రాయచోటి ఎంపీడీవోగా సురేశ్‌బాబు



రాయచోటిటౌన్, మే31(ఆంధ్రజ్యోతి): రాయచోటి ఎంపీడీవోగా టీ. సురేశ్‌బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సీ. వెంకటేశ్, కర్నూలు జిల్లా ఆదోని డివిజన్‌కి డీఎల్‌డీవోగా పదోన్నతిపై వెళ్లారు. జిల్లా పరిషత్ అధికారుల ఆదేశాల మేరకు ఆయన స్థానంలో రాయచోటి మండల అభివృద్ధి అధికారి (ఎఫ్ఏసీ)గా సురేశ్‌బాబు బాధ్యతలు తీసుకున్నారు.

వైభవంగా యల్లమ్మ జాతర

వీరబల్లి, మే31(ఆంధ్రజ్యోతి): వీరబల్లి మండలం వంగిమళ్ల పెద్దూరులో యల్లమ్మ తల్లి జాతర శనివారం మూడవ రోజుకు చేరుకుంది. అమ్మవారికి లక్ష్మీనగర్‌కు చెందిన అనిపిరెడ్డి కుటుంబం జొన్నల సాంగెం, కావలిగడ్డకు చెందిన యాదవుల కుటుంబం పాలు సాంగెం, నలపర్వతయ్యగారిపల్లెకు చెందిన పెద్దిరెడ్డిగారి కుటుంబం చీర సాంగెం, నాగిరెడ్డిగారిపల్లెకు చెందిన నాగిరెడ్డిగారి కుటుంబం ఆడబిడ్డ సాంగెం ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించి పూజలు చేశారు. అమ్మవారికి సిద్దల బోనం పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిండుజాతర ప్రారంభమైంది. ఊరేగింపులో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాతరకు వచ్చే భక్తుల కోసం దాతలు అన్నదానం ఏర్పాటు చేశారు.



యల్లమ్మ తల్లికి బోనాలు తీసుకెళుతున్న భక్తులు

పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



పదవీ విరమణ పొందిన పోలీసులతో అదనపు ఎస్పీ వెంకటాద్రి

రాయచోటిటౌన్, మే31(ఆంధ్రజ్యోతి): మే నెలలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులు, ఒక సీనియర్ అసిస్టెంట్‌లను శనివారం ఎస్పీ విద్యాసాగర్‌నాయుడి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన తంబళ్లపల్లి పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ సుబ్రమణ్యం, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్‌ఐలు నారాయణరాజు, ఉమర్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ ఎండీ హేమలతలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అదనపు ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ పోలీసుశాఖలో చేరి 35 నుంచి 38 సంవత్సరాల పాటు సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమన్నారు. ఇతర శాఖల ఉద్యోగులు వేరు, పోలీసు ఉద్యోగం వేరని, కుటుంబ సభ్యులను వదిలి క్రమశిక్షణ, అంకిత భావంతో ఇన్నిరోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించారని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్ సకాలంలో అందేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ డీఎస్పీ ఎం. శ్రీనివాసులు, ఏఏవో జే.త్రినాథసత్యం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ పీ.రాజారమేశ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వీజే రామక్రిష్ణ, ఎం.పెద్దయ్య, ఎస్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

● రైల్వేకోడూరు ఎమ్మెల్యే, విప్ అరవ శ్రీధర్

రైల్వేకోడూరు, మే 31(ఆంధ్రజ్యోతి):కడప జిల్లాలోని మైలవరంలో పసిబిడ్డపై అత్యాచారం చేసి హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, విప్ అరవ శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం రైల్వేకోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన సంఘటన రాష్ట్రంలోని ప్రజలను తీవ్రంగా కలచివేసిందన్నారు. చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. చిన్నారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇలాంటి తప్పులు చేయాలంటే బయపడేలా కొన్ని దేశాల్లో ఉన్నట్లు బహిరంగ శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలకు సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను తెలియజేసి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఇలాంటి కేసుల్లో స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసి తప్పు చేయాలనే ఆలోచన రాకుండా తీర్పులు వెలువరించాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు బిడ్డల విషయం లో జాగ్రత్తగా ఉండాలని, మగపిల్లలను కూడా అత్యంత క్రమశిక్షణగా పెంచాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి మాట్లాడుతూ మానవ మృగాలను వెంటనే శిక్షించాలన్నారు. మైసూరివారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్త మాట్లాడుతూ జనసేన ముఖ్య ఉద్దేశం మహిళల సంరక్షణ అని, మగ పిల్లలకు ఆడపిల్లలతో ఎలా మెలగాలో తల్లిదండ్రులు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్, ఆలం రమేష్, మంగారపు నరసింహులు, ముద్దపోలు రామసుబ్బయ్య, పసుపులేటి వెంకటరమణ, కొండేటి రమణ, సింగమల రామ్మూర్తి, గుగ్గిళ్ల సుబ్బరాయుడు, కొండేటి శ్రీధర్, సాధు కిషోర్, తాతంశెట్టి నరసింహప్రసాద్, యద్దల అనంతరాయులు, లవలూరి చరణ్, గంటా రాజ, బంకాపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ



జెండాను ఆవిష్కరించిన నేతలు, కార్మికులు

రాజంపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) : సీఐటీయూ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ నాయకులు శనివారం రాజంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ రమణ, ప్రసాద్, లక్ష్మీదేవి, ఎంవీ రమణ, సాలమ్మ, సురేష్ పాల్గొన్నారు.

అంజన్న విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో సుగవాసి

రామాపురం, మే31(ఆంధ్రజ్యోతి): రాయచోటి- వేంపల్లి ప్రధాన రహదారిలోని రామాపురం మండలం కుమ్మరపల్లి పంచాయతీ పరిధిలోని సూరకవాండ్లపల్లె, సబ్‌స్టేషన్ ఎదురుగా అభయాంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, టీడీపీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ధర్మకర్త గుర్రాల వెంకట్రమణ ఆధ్వర్యంలో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్, మన్నేరు రామాంజనేయులు, పసుపులేటి నాగేంద్ర, రాజా, గుణమూర్తి, శేఖర్, బడిశెట్టి రవి, వాసు, వెంకట్రమణ, సురేంద్ర, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి



వీఆర్‌వో వెంకటసుబ్బారెడ్డిని సన్మానిస్తున్న తహసీల్దార్ రామాంజనేయులు, సిబ్బంది

రామాపురం, మే31(ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని రామాపురం తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రాచపల్లి వీఆర్‌వో వెంకటసుబ్బారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌వో వెంకటసుబ్బారెడ్డి రామాపురం మండలానికి 2022 ఫిబ్రవరి 26న బాధ్యతలు చేపట్టారన్నారు. ఈయన ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. తోటి వీఆర్‌వోలు కార్యాలయం సిబ్బంది పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. ఆర్ఐ సమ్మద్‌ఖాన్, టీడీపీ నాయకులు గంగిరెడ్డి, లక్ష్మీరెడ్డి, మదన, వీఆర్ఏలు పాల్గొన్నారు.





7న థీమ్ పార్కు వద్ద యోగా

థీమ్ పార్కును పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్



108 విగ్రహం వద్ద స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్

రాజంపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలంలోని బోయనపల్లె వద్ద ఉన్న అన్నమయ్య థీమ్‌పార్కును శనివారం కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రతో కలిసి పరిశీలించారు. చారిత్రాత్మక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 7న అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజంపేట తహశీల్దారు పీర్‌మున్నీ, ఎంపీడీవో వరప్రసాద్‌లతో కలిసి యోగా ఏర్పాట్లకు స్థలం పరిశీలించారు. ఈ పార్కులో ఎంతమంది కూర్చుని యోగా చేయవచ్చని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఎంపీడీవో, తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ ప్రాంతంలో అన్నమయ్య సంకీర్తనలు పాడేవారు ఎవరైనా ఉంటే వారిని ఆహ్వానించి వారి చేత అన్నమయ్య సంకీర్తనలు ఆలపిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాకారులు లేనిపక్షంలో మైకు ద్వారా అన్నమయ్య సంకీర్తనలు ప్లే చేయాలని తెలిపారు. యోగా కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

సౌమ్యనాథస్వామిని దర్శించుకున్న కలెక్టర్

నందలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథస్వామిని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ శనివారం దర్శించుకున్నారు. రాజంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ అధ్యక్షులు యెద్దల విజయసాగర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చక్రాల సాయినాథ్, టీఎన్ఎస్ఎఫ్ వేణు, టీడీపీ నాయకులు మోడపోతుల రాము, తహసిల్దారు పుల్లారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందచేసిన కలెక్టర్



వృద్ధురాలికి పింఛన్ అందచేస్తున్న కలెక్టర్ శ్రీధర్

రాజంపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపాక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీ పింఛన్లు ఇస్తున్నారా లేదా? పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడుగుతున్నారా? మీకు ప్రతినెలా ఒకటో తేదీ ఎంత పింఛను ఇస్తున్నారని లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ ప్రతినెలా 4 వేల రూపాయలు పింఛను ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. ఇందులో ఒక్క రూపాయి తక్కువ వచ్చినా వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆదివారం సెలవు కాబట్టి ఒక్క రోజు ముందే 31వ తేదీ పింఛన్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దారు పీర్ మున్నీ, పంచాయతీ కార్యదర్శి చలపతి, పింఛను పంపిణీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఫస్ట్

రాయచోటి (కలెక్టరేట్), మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఫస్ట్ ప్లేస్‌లో నిలిచిందని డీఆర్‌డీఏ ఇన్‌చార్జి పీడీ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పింఛన్ల కార్యక్రమాలు సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 6 గంటలకే ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. శనివారం సాయంత్రానికి 94.37 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బందిని ఆయన అభినందించారు.

అందరిదీ అదే గోల..!

- అభివృద్ధి జరగలేదని ఆవేదన
- మున్సిపల్ మీట్‌లో కౌన్సిలర్ల నిరసన
- సీజనల్ వ్యాధులతో జాగ్రత్త : చైర్‌పర్సన్ మనూజ



మాట్లాడుతున్న కమిషనర్ ప్రమీల, చిత్రంలో చైర్‌పర్సన్ మనూజ

మదనపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లంది. వార్డుల్లో ఎక్కడి పనులు అక్కడే. అభివృద్ధి జాడే లేదు. చెప్పుకోవడానికి ఏమీ లేదు. వీధుల్లో తిరగాలంటేనే ప్రజలు అడిగే ప్రశ్నలకు, నిలదీతలకు తలవంచుకుని వెళ్లాల్సి వస్తోంది. కనీసం అత్యవసరమైన ఏరియాలో రూ.లక్ష ఖర్చు చేసి రోడ్డు నిర్మించడం పక్కన పెడితే, మురికినీరు వెళ్లడానికి కల్వర్టు కూడా నిర్మించలేకపోయాం అంటూ మెజారిటీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ వి.మనూజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎప్పటిలాగే ఈసారీ అదే ఆవేదన వెలిబుచ్చారు. ఇలా మాట్లాడిన వారంతా పురపాలికలో కొలువుదీరిన వైసీపీ కౌన్సిలర్లే. ఈ సందర్భంగా కౌన్సిలర్ పెరవలి రాజేశ్ మాట్లాడుతూ తన వార్డులో నాలుగేళ్లలో రూ.5 లక్షల పనిచేసే అయిదు పనులు మాత్రమే చేపట్టామన్నారు. తన వార్డు పరిధిలో నాలుగు సచివాలయాలు వస్తాయని, ఎక్కడా సచివాలయంలో ఉద్యోగులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పనుల మీద వెళ్లే ప్రజలకు సరైన సమాధానం కూడా రావడం లేదని వాపోయారు. 33వ వార్డు కౌన్సిలర్ మందపల్లె వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలోనే తన వార్డు పెద్దదని, అటు జనాభా పరంగా, ట్యాక్సుల చెల్లింపులోనూ ప్రథమస్థానంలో ఉందన్నారు. అయితే అక్కడి ప్రజలకు కనీస సౌకర్యాలైన రోడ్లు, కాలువలు నిర్మించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా అత్యవసరమైన చోట రోడ్డు నిర్మించలేక, ప్రజల నుంచి నిత్యం చీవాట్లు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. రాజకీయాల్లోకి వచ్చి తప్పు చేశానని, ఇలాంటి పరిస్థితి మరెవరికీ వద్దంటూ సమావేశం నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.ఎ.నూర్‌ఆజాం పరిస్థితీ ఇంతే. స్థానిక సైదాపేటలో డ్రైనేజీ నిర్మించాలని మూడేళ్లుగా చెబుతున్నా..పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నిత్యం తనను నిలదీస్తున్న ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తానేమీ రోడ్లు అడగలేదని, అత్యవసరమైన చోట డ్రైనేజీ మాత్రమే అడుగుతున్నట్లు ఆయన సమావేశం దృష్టికి తెచ్చారు. అలాగే బాహుదానదిలో చెత్త, ఇతర వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా పోరాటం చేస్తున్నా ఫలితం లేదని వైస్‌చైర్మన్ వాపోయారు. మరో కౌన్సిలర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఇప్పటికే నాలుగున్నరేళ్ల పూర్తయిందని, ఇక మిగిలిన ఆరు నెలల్లో ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు.

మరో కౌన్సిలర్ బి.ఎ.ఖాజా మాట్లాడుతూ మున్సిపాలిటీలో అద్దె భవనాల్లో నడుస్తున్న వార్డు సచివాలయ భవనం యజమానులకు ఎనిమిది నెలలుగా అద్దెలు చెల్లించలేదని, ఇలా అయితే అద్దెపై ఆధారపడి జీవించే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారపుసంత, దినసరి గేటు వసూళ్లపై రెండు నెలలుగా వివాదం నడుస్తుండగా, ఇన్ని రోజులు గేటు వసూళ్ల ఎవరు.. ఎంత చేశారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌కు దీన్ని ఏ లెక్కన జమ చేస్తా రో చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ ఎస్.ముబీనా మాట్లాడుతూ గేటు వసూళ్ల వివాదంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతోందన్నారు. రోజువారీ ఎవరు వసూలు చేస్తున్నారు.? ఎంత చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

20వ వార్డు కౌన్సిలర్ పి.తులసి మాట్లాడుతూ అధికార పార్టీ నుంచి తాను ఒక్కరే టీడీపీ నుంచి గెలిచానని, ఆ వార్డులో అభివృద్ధి పనుల్లో వివక్షచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వార్డు మున్సిపాలిటీలో ఉందా? లేదా? అంటూ ప్రశ్నించారు. అజెండాలోకి వచ్చిన అంశాలను రెండు నెలలుగా కక్ష గట్టి ఆమోదం తెలపకుండా అడ్డుకుంటున్నారని తులసి వాపోయారు. అలాగే కౌన్సిలర్లు వశీం అక్రమ్, రామిశెట్టి శివయ్యలు తమ వార్డులో నెలకొన్న సమస్యలు, జరగని అభివృద్ధి పనులపై ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల మాట్లాడుతూ అభివృద్ధి పనులపై కొందరు కౌన్సిలర్లు అడిగినట్లు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామన్నారు. సీఎఫ్ఎంఎస్‌తో బిల్లులు కాక పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో సమస్య వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రీన్‌చానెల్ ఏర్పాటు చేసిందని, త్వరలో పెండింగ్ బిల్లులు చెల్లింపులు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నలుగురు కౌన్సిలర్లు ప్రస్తావించినట్లు అత్యవసరమైన పనులను త్వరలోనే పూర్తిచేయనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. సమావేశం ప్రారంభంలో మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శానిటేషన్ మరింత మెరుగు పరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అజెండాలోని అయిదు అంశాలు మినహా మిగిలిన వాటిని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

పులిచెర్లకు తరలిన ఒంటరి ఏనుగు

- ఊపిరి పీల్చుకున్న పీలేరు ప్రజలు



రొంపిచెర్ల మండలం గాడిదేటివారిపల్లె వద్ద పీలేరు ఫారెస్టు సిబ్బంది

పీలేరు, మే 31 (ఆంధ్రజ్యోతి): పీలేరు మండల ప్రజలను గజగజలాడించిన ఒంటరి ఏనుగు పులిచెర్ల మండలంలోకి ప్రవేశించినట్లు పీలేరు ఫారెస్టు అధికారులు తెలిపారు. శేషాచల అడవుల నుంచి వేరుపడిన ఒంటరి ఏనుగు గురువారం రాత్రి పీలేరు మండలం జాండ్ల, గూడరేవుపల్లె, బోడుమల్లువారిపల్లె, ఎర్రగుంటపల్లె పంచాయతీల్లో సంచరించిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఒంటరిగా ఉండడంతో అది ఎప్పుడు, ఎక్కడ, ఎటువంటి విధ్వంసం సృష్టిస్తుందోనని పీలేరు మండల ప్రజలు, పోలీసులు, ఫారెస్టు సిబ్బంది భయపడ్డారు. అయితే వారు భయపడినట్లు ఏమీ జరగకపోవడంతో వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. సాధారణంగా గుంపు నుంచిగానీ, సహచరి నుంచి విడిపోయిన ఏనుగులు చాలా ప్రమాదకరంగా ఉంటాయని, ఏ క్షణంలో ఎలా ప్రవర్తిస్తాయో ఊహించడం కష్టమని, అటువంటిది అది అత్యంత ప్రశాంతంగా తన గమనాన్ని సాగించడం కొత్తగా ఉందని వారు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి పీలేరు మండలం గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలోని తిరుపతి-మదనపల్లె రహదారి సమీప తోటల్లో తలదాచుకున్న ఏనుగు, శుక్రవారం రాత్రి రొంపిచెర్ల మండలం బండకిందపల్లె పంచాయతీ కమ్మోళ్లపల్లె వద్ద ఉన్న తోటల్లో కనిపించినట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో రొంపిచెర్ల, పీలేరు బీట్‌ల ఫారెస్టు సిబ్బంది అక్కడి నుంచి దాని పాదముద్రలను పరిశీలించారు. రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లు పంచాయతీ రామిరెడ్డిగారిపల్లె, గాడిదేటివారిపల్లె గ్రామ సమీపంలో పులిచెర్ల మండలంలోకి ప్రవేశించినట్లు నిర్ధారించారు. గాడిదేటివారిపల్లెకు చెందిన రైతు ఓబులేశు మామిడి తోటలో దాని పాదముద్రలు ఉండడంతో అది పులిచెర్ల మండలంలోకి వెళ్లిందని నిర్ధారించుకుని ఆ బీట్ సిబ్బందికి, ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), మే 31 (ఆంధ్రజ్యోతి): బాలల, కౌమార కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ చర్యలు చేపట్టాలని, జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో దేశవ్యాప్తంగా జూన్ 1 నుంచి 30వ వరకు చేపట్టనున్న బాలల, కౌమార దశ పిల్లల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమంపై కార్మికశాఖ, పోలీసు, విద్య, వైద్య తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్మికశాఖ అధికారి రంగరాజు జూన్ 1 నుండి 30 వరకు జిల్లాలో జరగబోయే బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాల గురించి పలు విషయాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ, వారి పునరావాసమే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ పనిచేయాలని సూచించారు. బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఈ ప్రచార కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు శాఖ వారు టాస్క్‌ఫోర్స్ కమిటీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. చైల్డ్‌లైన్ వారు ఎన్జీవోల సహకారంతో బాల కార్మిక వ్యవస్థ జిల్లాలో ఎక్కడెక్కడ ఉందో తెలియజేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ జిల్లా వివిధ పాఠశాలల్లో డ్రాపౌట్ అయిన విద్యార్థుల వివరాలు తెలియజేసి టాస్క్‌ఫోర్స్ కమిటీ పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖ ఆధ్వర్యంలో బాల, కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధం, నియంత్రణ) చట్టం 1986, సవరణ చట్టం-2016పై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా కార్మికశాఖ అధికారి రంగరాజు, పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న వ్యాన్ : ఒకరి మృతి



మృతి చెందిన బషీర్

రైల్వేకోడూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శాంతినగర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో లారీని వ్యాన్ ఢీకొనడంతో వ్యాన్ డ్రైవర్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని మైసూరివారిపల్లె పంచాయతీలో శాంతినగర్ బ్రిడ్జి వద్ద తిరుపతి నుంచి కడప వైపు వెళుతున్న లారీని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన మ్యాక్సీ వ్యాన్ ఢీకొంది. ప్రమాదంలో మ్యాక్సీ డ్రైవర్ బషీర్ (50) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వేకోడూరు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



బోల్తా పడ్డ మినీ వ్యాన్



గాయపడ్డ వారిని 108లో తరలిస్తున్న దృశ్యం

- ముగ్గురికి గాయాలు

సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం శివారులో శనివారం సిమెంటు పోల్స్, గ్రిల్స్ రవాణా చేస్తున్న మినీ లారీ అదుపు తప్పి బోల్తాపడడంతో నలుగురికి గాయాలయ్యాయి. వారిలో ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... కడప రామాంజనేయపురం నుంచి బద్వేలుకు శనివారం సిమెంట్ పోల్స్, గ్రిల్స్ రవాణా చేస్తున్న మినీ లారీ అదుపు తప్పి బోల్తా పడడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కూలీలు అబ్దుల్‌బర్, ఆర్‌బాచ్, అఫ్సర్ కడప నగరానికి చెందిన జింకా చంద్ర గాయాలపాలయ్యారు. వారిని మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చంద్ర (45) మృతి చెందాడు. చంద్ర బద్వేల్ గ్రామంలో తన సొంత స్థలం చుట్టూ సిమెంట్ పోల్స్ పాతడానికి వాహనంలో తీసుకెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఎస్ఐ మహమ్మద్ రఫీని వివరణ కోరగా కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

చెత్తకుప్పలో మందులు



2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మందులు

- 2026 వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నా...



చెత్తకుప్పలోఉన్న ప్రభుత్వ వైద్యశాల మందులు

నందలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం సమీపంలోని చెత్తకుప్పలో ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించిన మాత్రలు శనివారం దర్శనం ఇచ్చాయి. ఇందులో కాలం చెల్లిన మాత్రలతో పాటు 2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మాత్రలు కూడా ఉన్నాయి. ఇలా రోగులకు అందాల్సిన మాత్రలు చెత్తకుప్పల పాలు కావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి మాత్రలు పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సంఘటనపై ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శరత్‌కమల్‌ను వివరణ కోరగా ఆ మాత్రలు మా పీహెచ్‌సీకి సంబంధించినవి కావని తెలిపారు. అదేవిధంగా నందలూరు, నాగిరెడ్డిపల్లెకు సంబంధించిన సిబ్బందిని పూర్తిగా విచారించగా ఆ మందులు తమవి కావని స్పష్టంగా తెలియజేశారని అన్నారు. మరి ఆ మాత్రలు ఎక్కడి నుంచి అక్కడికి వచ్చాయో దేవుడికే తెలియాలి.

సహజ సంపద మాఫియామయం

- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజా ఉద్యమాలు
- సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వక్తల పిలుపు



సదస్సులో మాట్లాడుతున్న నీటి పారుదలశాఖ నిపుణుడు లక్ష్మీనారాయణ

రాయచోటిటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సహజ సంపద అయిన ఎర్రచందనం, మంగంపేట ముగ్గురాయి మాఫియామయమైందని, జిల్లాలో తాగు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని నీటి పారుదలశాఖ నిపుణుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రీతం కల్యాణ మండపంలో సీపీఐ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలైనా నేటికీ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న హంద్రీ-నీవా, గాలేరు- నగిరి ప్రాజెక్టులు పూర్తి కావడానికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హంద్రీ-నీవా పూర్తయితే జిల్లాలో లక్షా 50 వేల ఎకరాలు సాగవుతాయని, ప్రాజెక్టు పూర్తి చేయడంలో పాలకుల నిర్లక్ష్యాన్ని జిల్లా ప్రజలు ఎండగట్టాలని కోరారు. పీసీసీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయాలని, రవాణా వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు. టమోటా ఆధారిత పరిశ్రమలు, మామిడి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ మంగంపేట మైన్స్‌ను కొల్లగొట్టడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కడప-బెంగళూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయడంలో గతంలో వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జూన్ 23న జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త విశ్వేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేశ్, సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టన్ను రూ.10 వేలకు
తక్కువ కాకుండా చూస్తాం

- మామిడి రైతులతో కుడా చైర్మన్ ముక్కా, ఎమ్మెల్యే శ్రీధర్
- రైతుల ఎదుటే కలెక్టర్‌తో చర్చించిన నాయకులు



మామిడి మండీలో రైతులతో కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్, తదితరులు

రైల్వేకోడూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): జ్యూస్ పరిశ్రమలకు టన్ను మామిడి కాయలను రూ.10 వేలకు తక్కువ కాకుండా చేస్తామని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్‌లు తెలిపారు. శనివారం రైల్వేకోడూరు మామిడి యార్డులో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి రైతులు నష్టపోకుండా జ్యూస్ పరిశ్రమలతో చర్చించి జ్యూస్‌కు పంపించే కాయలకు ధరలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిత్తూరు జ్యూస్ పరిశ్రమల యజమానులను పిలిపించి రైతులతో మాట్లాడిస్తామన్నారు. మార్కెట్ యార్డు కమిటీ అధ్యక్షుడు తిమ్మిశెట్టిపల్లె మణి, సభ్యులు ఎస్ఎస్ఆర్, జీజేఆర్, మున్వర్, వీరా మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో రోడ్లు సక్రమంగా లేవని, వర్షం పడితే ఇబ్బందిగా ఉందని, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. ప్రస్తుతం మామిడి రైతులు, వ్యాపారుల పరిస్థితి బాగోలేదని వాపోయారు. దీంతో కుడా చైర్మన్, ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడి కాయల ధరల విషయంగా తాము చర్చించి న్యాయం చేస్తామని, రోడ్లు తదితర వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండీలను పరిశీలించారు. రైతుల ఎదుట కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో ఫోన్‌లో మామిడి పరిస్థితిపై వివరించారు. స్పందించిన కలెక్టర్ జ్యూస్ పరిశ్రమల యజమానులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, కట్టా బాలాజీ, గిరి, ఉడుం శివారెడ్డి, పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బిహారీలు

బంగారు మెరుగుపెడతామని అపహరణ



బిహారీలను కట్టేసిన స్థానికులు

సుండుపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): సుండుపల్లె పోలీసులు బిహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు తెలిపారు. శనివారం మండలంలోని పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీ మాన్యంవారిపల్లెకు చెందిన నరసింహారెడ్డి ఇంట్లోకి వెళ్లి బంగారం మెరుగు పెడతాం అని కోరగా వాళ్లు నిరాకరించారు. పక్క ఇంట్లో నాగిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టి దొంగతనం చేస్తుండగా శబ్దం రావడంతో వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. అలాగే కుర్వపల్లిలోని కామిని వెంకట్రమణ కొడుకురమేశ్ ఇంట్లో బొట్టు చైను మెరుగుపెడతాం అని తీసుకుని ఒక ద్రావణంలో అద్ది బంగారాన్ని ఆ ద్రావణంలో కరిగించుకొని నకిలీ బంగారం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. కాగా వీళ్లు శుక్రవారం కూడా సానిపాయిలో మూడు ఇళ్లలో దొంగతనం చేసి బంగారు, నగదు కాజేసినట్లు సమాచారం. అజ్ఞాత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని స్థానికులు, గ్రామస్తులు సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రచారం చేశారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా విచారిస్తున్నట్లు తెలిపారు.

రైలుకింద పడి ఏఎస్ఐ ఆత్మహత్య

కడప క్రైం/సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-కనుమలోపల్లె రైల్వేస్టేషన్ల మధ్య ఓ ఏఎస్ఐ గూడ్సు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు కడప రైల్వేపోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా చక్రాయపేటలోని కల్లూరుపల్లె తాండాకు చెందిన ముక్కె పురుషోత్తంనాయక్ (53) కడప పీసీఆర్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన కడప ఆర్టీసీ కాలనీలోని వాసుదేవరెడ్డినగర్‌లో నివాసం ఉంటున్నాడు. తెల్లవారుజామున ఇంటి నుండి బయటికి వచ్చాడని, అక్కడ నుండి కనుమలోపల్లె వెళ్లి ఉదయం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. రైల్వే డిప్యూటీ స్టేషను మాస్టరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఈయన కుమారుడు కడప ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఏఎస్ఐ పురుషోత్తంనాయక్ ఆత్మహత్యకు అతని అనారోగ్య సమస్యలా, లేక విధుల్లో వత్తిడి కారణమా, మరే ఇతర కారణమా అన్న విషయం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఏఎస్ఐ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయనున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి ...


సంఘటనాస్థలి వద్ద మృతదేహం

వల్లూరు, మే 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గంగాయపల్లె రైల్వేస్టేషన్‌లో శనివారం ఉదయం 10గంటలకు హుబ్లీ రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. శనివారం ఉదయం తిరుపతి నుంచి హుబ్లీ రైలులో ప్రయాణం చేసి గంగాయపల్లె రైల్వేస్టేషను వద్ద దిగాడని, రైలు కదిలిన వెంటనే ఆ రైలు కిందనే పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి వయసు సుమారు 45 నుంచి 50సంవతసరాల వరకు ఉంటుందని, కుడి ఛాతీపైన నల్లటి పుట్టుమచ్చ, ఎడమ చెంపపై నల్లటి పుట్టుమచ్చ ఉన్నాయన్నారు. నిలువు గీతల షర్టు, కాకి రంగు నైట్‌ప్యాంటు ధరించాడన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వెంటనే కడప రైల్వేపోలీసు 9440900811 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఐదుగురు గంజాయి విక్రేతల అరెస్టు


- మూడు కిలోల గంజాయి, బైకు స్వాధీనం
- కడప ఎక్సైజ్ సీఐ

కడప క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రవీంద్ర నగర్‌లోని బ్రిడ్జి వద్ద గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు కడప ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ క్రిష్ణకుమార్ తెలిపారు. కడప నగరం చిన్నచౌకులోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ నీలకంఠేశ్వర్‌రెడ్డితో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. రవీంద్రనగర్‌కు చెందిన పటాన్ బిలాల్ అహ్మద్‌ఖాన్ కూలీ పనులు చేసుకుంటూండేవాడని, పనులతో పాటు ఒడిస్సా రాష్ట్రం నుండి గంజాయి రవాణా చేస్తూ మరో నలుగురి ద్వారా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతను ఒడిస్సా రాష్ట్రంలోని గులుకూరులో 15 కేజీల గంజాయి రవాణా చేస్తూ అక్కడ పోలీసులకు పట్టుబడడంతో అక్కడ 2022లో కేసు నమోదైనట్లు తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి వాటిని వంద గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి కడప టీ షాపుల్లో పని చేస్తున్న మాస్టర్ మహబూబ్‌బాషా, సయ్యద్ షేక్ అర్షద్, అలాగే ఏసీ మెకానిక్‌గా పని చేస్తున్న సయ్యద్‌మహ్మద్ ఉమర్, అలాగే వస్త్రదుకాణంలో పని చేస్తున్న షేక్ మహ్మద్‌రఫీ కలిసి వంద గ్రాములు గంజాయిని రూ.600కు అమ్మి సొమ్ము చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన వారికి నేరచరిత్ర ఉందని, వీరిలో మహ్మద్‌రఫీ 10.5 కేజీల గంజాయి విక్రయిస్తున్న సమయంలో కడప టూటౌన్ పోలీసులు గత ఏడాది అరెస్టు చేశారన్నారు. అరెస్టయిన వీరి నుంచి 3 కేజీల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను రిమాండుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐలు మహేంద్ర, నరసింహారావు. సతీష్, సిబ్బందిని సీఐ అభినందించారు.

కరెంటు స్తంభం పైనుంచి జారి పడి లైన్‌మన్‌కు గాయాలు

పెద్దతిప్పసముద్రం, మే 31(ఆంధ్రజ్యోతి): పీటీఎం మండలం కందుకూరు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ (జేఎల్ఎం, జూనియర్ లైన్‌మెన్)గా పని చేస్తున్న బాలకృష్ణ కరెంటు స్తంభంపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాలివాన బీభత్సానికి శుక్రవారం రాత్రి మండలంలోని పలు చోట్ల కరెంటు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో భాగంగా శనివారం తెల్లవారుజామున జేఎల్ఎం బాలకృష్ణ తోటి సిబ్బందితో కలసి నడింపల్లె వద్ద కరెంటు స్తంభం ఎక్కాడు. కాలు జారడంతో స్తంభం పైనుంచి పడిపోయి గాయపడ్డాడు. తోటి సిబ్బంది హుటాహుటిన అతడిని మదనపల్లెలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు ట్రాన్స్‌కో ఏఈ గిరిధర్ తెలిపారు.

ఆగిన లారీని ఢీకొన్న కారు : ఒకరి మృతి


క్రేన్‌తో కారును తొలగిస్తున్న దృశ్యం

ఖాజీపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-కర్నూలు జాతీయ రహదారిలోని నందిపాడు సమీపంలో ఆగిన లారీని ఢీకొన్న కారు సంఘటనలో బి.లక్ష్మిప్రసన్న (45) మృతిచెందింది. స్థానికుల కథనం మేరకు హైదరాబాదు నుండి అరుణాచలం వెళ్లేందుకు వెళుతుండగా నందిపాడు సమీపంలోకి రాగానే లారీని ఢీకొనడంతో లక్ష్మిప్రసన్నకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది. మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించినట్లు వారి కుటుంబీకులు తెలిపారు.

పంట పండింది

- రబీ దిగుబడులు ఆశాజనకం
- గిట్టుబాటు ధరలేక వేరుశనగ రైతుల్లో ఆందోళన

మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. కానీ గిట్టుబాటు ధర లేకే రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాదని వాపోతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.


ఆరబెట్టేందుకు రోడ్డు మీద కుప్పగా పోసిన చెనక్కాయలు

దువ్వూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో అటు ఖరీఫ్‌తో పాటు రబీలో కూడా వేరుశనగ పంట వేసేందుకు రైతులు మక్కువ చూపుతారు. రబీలో మండల వ్యాప్తంగా ఈ-క్రాప్ చేసిన మేరకు 426 ఎకరాల్లో సాగైనట్లు మండల వ్యవసాయ శాఖ తెలుపుతోంది. కానీ పొలాల మీదకు వెళ్లి లెక్కలు వేస్తే సరాసరి 700ఎకరాల మేర సాగైనట్లు తెలుస్తోంది. దువ్వూరుతో పాటు మైదుకూరు, ఖాజీపేట, చాపాడు, రాజుపాళెం మండలాల్లో కూడా వేరుశనగ సాగు చేశారు. ఎకరాలో పంట సాగుకు రూ.50 వేల దాకా పెట్టుబడుల కింద వెచ్చించారు. చేతికందిన పంటను ఉడుపుకునేసరికి 50 వేలు ఖర్చు దాటుతోందని రైతులు అంటున్నారు. పంట ఆశాజనకంగా కనపడుతుండడంతో దిగుబడులు పుష్కలంగా అందాయి. ఎకరాకు 40 నుంచి 50 మూటల కాయలు అందుతున్నాయి.

నిరాశ పరుస్తున్న ధరలు

దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయే కానీ ధరలు రైతులను నిరాశ పరుస్తున్నాయి. మూట (44 కేజీలు) రూ.2 వేల నుంచి రూ.2,300 ధర పలుకుతున్నాయి. కిందటి ఏడాది ఇదే బస్తా ధర రూ.3 వేలు ధర పలికింది. ఎకరాలో పండిన పంటలో రూ.25 వేలు దాకా అదనంగా రావాల్సిన ఆదాయాన్ని రైతులు కోల్పోతున్నారు.

వేరుశనగ పట్ల తగ్గుతున్న ఆసక్తి

వేరుశనగ సాగు పట్ల రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. గడిచిన నాలుగేళ్లలో సాగైన విస్తీర్ణాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. 2021-22 సంవత్సరంలో మండల వ్యాప్తంగా 1657 ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు. 2022-23లో 1688 ఎకరాలు, 2023-24లో 492 ఎకరాల్లో, 2024-25లో 426 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. వేరుశనగకు బదులు మినుము సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు.

ఖర్చులు పెరిగాయి..



నాలుగు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశాను. ఎకరాకు రూ.55వేల నుంచి రూ.60 వేల దాకా పెట్టుబడులయ్యాయి. అదే మినుము, జొన్న లాంటి పంటలకు పెట్టుబడులు తక్కువ. చెనక్కాయలు బాగా పండితే కొద్దో గొప్పో లాభాలు వస్తున్నాయి. దీంతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటల సాగుకు మొగ్గుచూపుతున్నాం.

- కొండారెడ్డి, వేరుశనగ రైతు, గుడిపాడు

ఎస్.ఉప్పలపాడును అత్యున్నత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష

- వందశాతం అక్షరాస్యత సాధించాలి : కలెక్టర్


ఎస్.ఉప్పలపాడు గ్రామ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశంలో కాకుండా దేశంలో సాలెవారి ఉప్పలపాడును అత్యున్నత గ్రామంగా తీర్చిదిద్దాలని తన ఆకాంక్షగా అని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. శనివారం సాయంత్రం ఆర్డీవో సాయిశ్రీ, అన్ని శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని సందర్శించారు. ముందుగా ఆదర్శ గ్రామమైన ఎస్.ఉప్పలపాడులో మాయలూరి పార్వతి, రామక్రిష్ణారెడ్డి విద్యానికేతన్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు వివిధ సమస్యలపై విన్నవించారు. వృద్ధాప్య పింఛన్లు అందుకున్నారా అని పింఛనుదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెండు జాబ్‌కార్డులకు సంబంధించి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని గవిని వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి ఇంటిలో అభివృద్ధి ముఖ్యమన్నారు. ప్రతి ఇంటిలో చదువుకోవాలని, ఇండ్లు నిర్మించుకుని ఫ్రిజ్, ఏసీ, ఇంటర్నెట్ ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని అనుకుంటారన్నారు. కలిసికట్టుగా గ్రామంలో ఈస్థాయికి గ్రామాన్ని తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాల మేరకు ఎస్.ఉప్పలపాడు గ్రామంలో సందర్శించామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీ4 విధానం అమలులో ఉందన్నారు. ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్, గ్రామస్థులైన రామమనోహర్‌రెడ్డి స్వగ్రామాన్ని మరచిపోకుండా దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆస్తి ఉన్నవారు ప్రతి పేదవారికి సహకారం అందించాలని, అప్పుడే గ్రామం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం తుంగభద్ర హెచ్ఎల్‌సీ మాజీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరి విజయానంద్, రామమనోహర్‌రెడ్డి గ్రామాన్ని 2015లో దత్తత తీసుకున్నారన్నారు. 2019లో ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని ఆదర్శగ్రామంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీ మాట్లాడుతూ గ్రామంలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జి.రాజ్యలక్ష్మి, పంచాయతీరాజ్ అధికారులు శ్యాంసుందర్‌రాజు, డీఈ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో సైదున్నీసా, విద్యుత్ అధికారి రాజగోపాల్, తహసీల్దారు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు వీపీ ఓబుళరెడ్డి, ఎంబీ ప్రసాద్‌రెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

సీకేదిన్నె, మే 31 (ఆంధ్రజ్యోతి): రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూనెగింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ మంగేష్‌దుబే తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం చింతకొమ్మదిన్నె మండలంలోని నాగిరెడ్డిపల్లె రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడటం ద్వారా వారికి నూతన సాంకేతిక పరిజ్ఞానం లభించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. రైతులకు సమాచారం అందించేందుకు దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం పథకాలపై అవగాహన అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని, వర్షపు నీటిని జాగ్రత్తపరచుకునేలాగా రైతులు లోతు దుక్కులు, నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆత్మా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో నేల సమతుల్యతను కాపాడే విధంగా ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గుచూపాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయిమహేశ్వరి, సురేష్ కుమార్‌రెడ్డి, ఉద్యానశాస్త్రవేత్త జ్యోతిర్మయి, ఏవో ఈశ్వర్‌రెడ్డి, శైలజ, చంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'చలో సిద్ధేశ్వరం' తరలిన మహిళా రైతులు

రాజుపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్లాల దేవస్థానం నుంచి చలో సిద్ధేశ్వరం' కార్యక్రమానికి మహిళా రైతులు భారీగా తరలివెళ్లారు. శనివారం ఉదయం సంగమేశ్వరం వెళ్లేందుకు రాజుపాళెం మండలం నుంచి సుమారు 120 మంది భారతీయ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సహదేవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్సుల్లో బయల్దేరారు. సిద్ధేశ్వరం అలుగు శంకుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా ప్రజా బహిరంగసభకు తరలివెళ్లారు.

మహాభారత యజ్ఞానికి భారీ జనం



చిన్నమండెం, మే 31(ఆంధ్రజ్యోతి): మహభారత యజ్ఞంలో అర్జునుడు తపస్సు మాను ఎక్కే కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చారు. మల్లూరులో 12వ పంచమ వేద మహాభారత యజ్ఞంలో అర్జునుడు ఆవుల మళ్లింపు, తపస్సుమాను ఎక్కే సమయంలో ప్రజల మీద చల్లే ఫలహారాల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బెదిరించిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

పులివెందుల, మే 31 (ఆంధ్రజ్యోతి): బెదిరించిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విష్ణు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు... పులివెందులలో మే 29వ తేదీ రాత్రి 7.30గంటల ప్రాంతంలో పంచాయ తీ రాజ్ శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గంగనపల్లె రెడ్డిరాజు ఇంటికి వెళ్తున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం సమీపంలోకి రాగానే మనోజ్‌కుమార్‌రెడ్డి, దేశాయ్‌రెడ్డి, సాతుపాటి శ్రీనులు అడ్డగించి కొట్టి బెదిరించినట్లు రెడ్డిరాజు తెలిపారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

14 ఏళ్ళ నాటి కడప లిక్కర్ సిండికేట్ కేసు.. ఏడుగురు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు విముక్తి

కలికిరి, మే 31 (ఆంధ్రజ్యోతి): దాదాపు 14 ఏళ్ళ క్రితం కడప జిల్లాను కుదిపేసిన లిక్కర్ సిండికేట్ కేసులో విచారణను ఎదుర్కొంటున్న జిల్లాలో పనిచేసిన ఏడుగురు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు ఎట్టకేలకు విముక్తి లభించింది. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో 2010-11 మధ్య కడప జిల్లాలో వెలుగు చూసిన లిక్కర్ సిండికేట్ కేసును ఏసీబీ విచారించింది. ఇందులో ఏడుగురు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల పాత్ర వున్నట్లు ఏసీబీ 2012 నవంబరు 12న ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. వీరంతా కుట్రపూరితంగా లిక్కర్ సిండికేట్‌ను నడిపించడానికి క్రిమినల్ చర్యలకు పాల్పడ్డట్లు ఆరోపించారు. ఈ నివేదికను అనుసరించి క్రిమినల్ దుష్ప్రవర్తనతో వ్యవహరించిన ఏడుగురిపై విచారణ కోసం కేసును టీడీపీ (ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్)ని ప్రభుత్వం ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించింది. అప్పట్లో కడప ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ (ప్రస్తుతం తిరుపతి ఏపీఎస్‌బీసీఎల్ డిపో) ఎస్.తిరుపతయ్యతో పాటు ఇతర ఇన్‌స్పెక్టర్లు వరుసగా డి.నాగభూషణం (కోడూరు ప్రస్తుతం రిటైర్డు), ఎల్.రంగా రెడ్డి (జమ్మల మడుగు ప్రస్తుతం గుంటూరు ఎస్ఈబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్), కె.సహదేవ (ఎర్రగుంట్ల, ప్రస్తుతం పుట్టపర్తి), ఎం.రాధాకృష్ణ (మైదుకూరు ప్రస్తుతం మార్కాపురంఏపీఎస్‌బీసీఎల్ డిపో), ఎస్.విజయకుమార్ (మైదుకూరు, ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్ఈబీ డీటీఎఫ్ నంద్యాల), ఎన్.సుభాషిణి (పులివెందుల ఎస్ఐ, ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టరు ప్రస్తుతం ప్రొద్దుటూరు ఏపీఎస్‌బీసీఎల్ డిపో ఇన్‌స్పెక్ట రు)లు ట్రిబ్యునల్ ముందు తమ వైపు వాదనలను వినిపించా రు. వీరి వాద నలతో ఏకీభవించని ప్రభుత్వం అనంతరం ఈ కేసును విచారణ కమిషనుకు అప్పగించింది. కమిషన్ మెంబరుగా కె.వెంక టరామి రెడ్డిని 2023 మే 12న ప్రభుత్వం విచారణ కోసం నియమించింది. విచారణ కమిషన్‌కు సహాయకారిగా అడ్వకేటు వి.వి.ఎస్.ఆర్. కృష్ణా రెడ్డిని ప్రెజెంటింగ్ అధికారిగా కూడా ఏర్పాటు చేసింది. సుదీర్ఘ విచారణల తరువాత ఏడుగురు ఇన్‌స్పెక్టర్ల వాదనలతో ఏకీభవించిన కమిషన్ వీరిపై నమోదయిన అభియోగాలేవీ నిరూపణ కానందున తదుపరి చర్యలను ఉపసంహరించాల్సిందిగా సిఫారసు చేసింది. మొత్తం పూర్వాపరాలను పరిశీలించిన ప్రభుత్వం వచ్చిన అభియోగాల నుంచి విముక్తి కలిగిస్తూ రెవెన్యూ శాఖ (విజిలెన్స్) ముఖ్య కార్యదర్శి ముకేష్‌కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు.

గండికోట నుంచి సీబీఆర్‌కు నీరు విడుదల

లింగాల, మే 31 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)కు ఎత్తిపోతల ద్వారా విడుదల చేసిన నీరు శనివారం ప్రాజెక్టులోకి చేరింది. సోమవారం గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయగా మార్గమధ్యలో ఎత్తిపోతల పథకాల చెరువులను నింపుకొంటూ రావడంతో శనివారం సీబీఆర్‌లోకి 450క్యూసెక్కుల నీరు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 4.6టీఎంసీల నీరునిల్వ ఉంది. రెండు మోటర్ల ద్వారా గండికోట నుంచి 1000క్యూసెక్కుల నీటిని సీబీఆర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు.

నేటి నుంచి బాల కార్మికులపై ప్రత్యేక తనిఖీలు

కడప(వినాయకనగర్), మే 31(ఆంధ్రజ్యోతి): పలు రకాల వ్యవస్థల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించేందుకు ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కార్మికశాఖ ఉప కమిషనర్ శ్రీకాంత్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, మెకానిక్ షాపులు, వెల్డింగ్ షాపుల్లో బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరన్నారు. కార్మికశాఖ చట్టాలకు వ్యతిరేకంగా ఎక్కడైనా బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ శ్రీనివాస్



కడప ఎడ్యుకేషన్,మే 31 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్‌గా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ పోస్టుతో పాటు కడపలోని వైవీయూ హాస్టళ్ల (బాలురు, బాలికలు) చీఫ్ వార్డన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇది వరకు ప్రిన్సిపాల్, వసతి గృహాల చీఫ్ వార్డన్‌గా పనిచేసిన ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
AN ISO 90001-2000 Company,PCR WAREHOUSING LIMITED,"POINEERS IN LOGISTICS". Required candidates immediately, CAN APPLY Senior Accountant- Having Thorough Knowledge in Accountancy with exp. of 5 yrs in the latest TALLY Version .Accounts Manager-Having min. 2 yrs exp. with latest TALLY Version. (B.COM/ M.COM).The Manager(commercial)356,2ND Floor, Gandhi Road, Tirupathi. 0677-2227579 / 2227269 Email: pcrwhltd@gmail. com, commercial@drpcrayulu. com
AJT-X

LAND FOR SALE
★ తిరుపతి నుండి 15 కి.మీ. దూరంలో శ్రీకాళహస్తి పోవు 6 లైన్ నేషనల్ హైవే పక్కనే యున్న Land అమ్మబడును. స్కూల్, హోటల్, హాస్పిటల్, భవిష్యత్ పెట్టుబడులకు అనుకూలం. Contact: +91 7981582029 AJH-00720

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DER హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200879

WANTED
★ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్సని, పిల్లలను చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు కావలెను. ఏజెంట్స్ కూడా కావలెను. జీతం: 15k, ఏజెంట్ కమీషన్ : 5k. ఫోన్: 8977517749 AJH-6753

SITUATION VACANT
★ Wanted Security Guards for Hospital Chittoor (190 Rama Puram) Good Salary with PF & ESI. Ph: 85291 86501 / 89258 58225 AJH-37

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237577

CHANGE OF NAME
I, KONDAKAMARLA HASEENA, R/of D.No. 2-248-E, Kadiri Road, Diguva Kuravanka, Madanapalle T&M, Annamayya Dist, AP. PIN-517325, I have changed my name from KONDAKAMARLA HASEENA (Old Name) to SADDALAPALLI ASWEENA (New Name) for all purposes.
AJT-1281

WANTED
తిరుపతిలోని మున్సిపల్ ఆఫీస్ వెనుక గల తిరుమల స్టీల్స్ & హార్డ్వేర్ షాప్ నందు పనిచేయుటకు (M/F)వర్కర్స్ కావలెను. 9849445835
AJT - 274

CHANGE OF NAME
I, MURAPAKA SURYANARAYANA RAO (Old Name) S/o M. SURYANARAYANA, D.No.17- 414-2,A.P.H.B.Colony, Panagal, Srikalahasthi, Tirupati Dist., A.P. 517640.1 Changed my Name to MURAPAKA SURYANARAYANA (New Name).
AJT-1286

CHANGE OF NAME
I, Peervali Shaik Dastagir (Old Name) S/o Shaik Sattar, R/o D.No: 2-33, Gadi, Pallavolu, Kalikiri, Annamayya Dist., A.P. - 517237. I have changed my Name to SHAIK PEER VALI. Hence forth I will be known as SHAIK PEER VALI (New Name).
AJT-1285

WANTED
Wanted Teachers for Primary, Higher class All Subjects and Computers Teacher,Hostel wardens, P.E.T for a Reputed School in S.N Puram, Tirupati. Contact : 92908 98331, 70138 81383.
AJT-1263

PLOT FOR SALE
చంద్రగిరి టౌన్‌లో, తుడా అనుమతి పొందిన స్వర్ణముఖి నగర్‌లో 2736 చదరపు అడుగుల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. : 72004 71656
AJT - 4610

ఉద్యోగ అవకాశాలు
ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థయందు పనిచేయుటకు Female Employees కావలెను. కనీస విద్యార్హత 10th & above. సంప్ర: 95058 50438
AJT - 1281

LEASE / RENT
Godowns/Storage Space Available Syntific WareHouses / Godowns of 27000 Sft., (13500+13500) Readily available for rent. Near International Airport at Renigunta. Intrested Business Houses/ Individuals can approach. COMMERCIAL MANAGER PCR WAREHOUSING LTD.,98499 82900/ 98490 46567.Email:perwhltd@gmail.com, pcrayulu@gmail.com website:www.pcrwarehousingltd.com
AJT-X

WANTED
GP Electricals, Tirupati, Hiring-Walkin-Accountant/ System Administator/ Receptionist Accountant - Degree with Min 5 Years Accountant Exp with Understanding of GST, TDS, ITR Along with CA experence, Audits, projections, cash flow,reconciiations, Ledgers System Admin - Degree with Computer Skills and Min 3 Years Exp Receptionist - Degree with Min 3 Years Exp. Cell: 9133309137 Email:gurappaparameswara@ gmail.com
AJT-1280

PLOT FOR SALE
తిరుపతి ఎయిర్‌పోర్ట్ సమీపంలోని TCLS ఎదురుగా, International గురుకుల పాఠశాల ప్రక్కన తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకు కలదు. సంప్ర: 94943 92069, 82470 75857
AJT -1282

CHANGE OF NAME
I, Shaik Dastagir (Old Name) S/o Late Shaik Mahaboob Basha, R/o D.No:5-4, Gadi, Pallavolu, Kalikiri, Annamayya Dist., A.P. - 517237. I have changed my Name to SHAIK SATTAR. Hence forth I will be known as SHAIK SATTAR (New Name).
AJT-1284

PLOT FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా తుడా ఫైనల్ అప్రూవ్డ్ సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును నేరుగా సంప్ర 8096783848.
AJT - 1240

COMPUTERS / LAPTOPS
కొత్త కంప్యూటర్లు i3/ i5/ i7 తక్కువ ధరలకు 1 సం॥ వారంటీతో, సెకండ్స్ కంప్యూటర్లు 6వేల నుండి, సెకండ్స్ ల్యాప్‌టాప్స్ 9 వేల నుండి 25వేల వరకు 3నెలల వారెంటీతో కలవు. పాతవి అప్‌గ్రేడ్, ఎక్స్చేంజ్, సర్వీసింగ్ చేయబడును. ప్రయివేటు స్కూల్స్, కాలేజీలకు, ఆఫీసులకు బల్క్‌గా తక్కువ ధరలకు ఇవ్వబడును. (50% ఇన్‌స్టాల్‌మెంట్స్). వివరాలకు సంప్ర: S.V. కంప్యూటర్స్- TPT. 83318 57429
AJT -1207

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రేపటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

కలికిరి, మే 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ ఉదయం స్వామివారికి తిరుమంజనం చేస్తామన్నారు. సోమవారం రాత్రి అంకురార్పణ, మంగళవారం రాత్రి పల్లకీ సేవ, బుధవారం సింహవాహన సేవ, గురువారం రాత్రి హనుమంత వాహన సేవ, శుక్రవారం రాత్రి శేష వాహన సేవ, శనివారం మోహిని/గజవాహన సేవ, ఆదివారం రాత్రి కల్యాణోత్సవం అనంతరం గరుడ వాహన సేవ, 9వ తేదీ సోమవారం బ్రహ్మ రథోత్సవం, 10వ తేదీ మంగళవారం పారువేటతో పాటు దీపోత్సవం, చివరగా 11వ తేదీ బుధవారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం నిర్వహించనున్నట్లు వివరించారు.

అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం

వాల్మీకిపురం, మే 31(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోనేటివీధిలో వెలసిన అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పడిమెట్లకు అలంకరణలు చేసి పూజలు చేశారు. అనంతరం వేడుకలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో గురుస్వాములు టమోటా రామచంద్ర, చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

అహల్యాబాయి హోల్కర్‌కు నివాళి



అహల్యాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

వాల్మీకిపురం, మే 31(ఆంధ్రజ్యోతి): అహల్యాబాయి హోల్కర్ 250వ జయంతి సందర్భంగా శనివారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేసిన మహనీయురాలు, భారతదేశ సంస్కృతికి వన్నె తెచ్చిన వీరవనిత అంటూ ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శులు విష్ణుచైతన్య, మారుతిరెడ్డి, నాయకులు రెడ్డిశేఖర్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

రామసముద్రం, మే 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని మినికి గ్రామంలో శనివారం కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్లోత్సవం చూడడానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు.

3న కలికిరికి మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి

కలికిరి, మే 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, బీజేపీ నాయకుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం కలికిరి రానున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి ఎం.కృష్ణప్ప తెలిపారు. హైదరాబాదు నుంచి మంగళవారం మధ్యాహ్నం తిరుపతి విమానాశ్రయం చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన 2.35 గంటలకు కలికిరి చేరుకోనున్నారు. మరుసటి రోజు బుధవారం స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం కలికిరిలోనే బస చేస్తారు. గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు తిరుపతి బయలుదేరి వెళతారు. స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం అక్కడి నుంచి శుక్రవారం హైదరాబాదు వెళతారని కృష్ణప్ప వివరించారు

మహా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెద్దమండ్యం, మే 31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం టీడీపీ నేతలు మండల స్థాయి మహా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంటు విజేతలకు రూ. 22,116, రన్నర్స్‌కు రూ. 12,116 నగదు బహుమతి అందజేస్తామని టీడీపీ నేతలు బీటెక్ సుమన్, చిన్నరెడ్డిబాష, ఫరూక్, మస్తాన్ పాల్గొన్నారు.

అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

పెద్దమండ్యం, మే 31(ఆంధ్రజ్యోతి) మండలంలోని పాపేపల్లి బస్టాప్ సమీపం లోని సాయిబాబా గుడి పక్కన శనివారం వైవీ హరిణి, వైవీ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అభయ అంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదానం చేశారు. గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

మదనపల్లె అర్బన్, మే31(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించడం, వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర హెచ్చరించారు. శనివారం ఆయన మల్లికార్జున సర్కిల్ సమీపంలో తోపుడు బండ్లను తొలగించారు. హోటళ్లు, దుకాణాల ముందు వాహనాలు ఆపి ట్రాఫిక్స్ సమస్యకు కారణమైతే ఆయా దుకాణదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మదనపల్లె టూటౌన్ సీఐ రామచంద్ర, తాలుకా సీఐ కళా వెంకటరమణ, ఎస్‌ఐలు అన్సర్‌బాషా, గాయిత్రి, శివకుమార్, పోలీసులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి పూజలు

గుర్రంకొండ, మే 31(ఆంధ్రజ్యోతి):గుర్రంకొండ మండలం తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఉదయం అర్చన, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు.

'స్వచ్ఛత హి సేవ'కు తూట్లు

- అధ్వానంగా పారిశుధ్యం
- విచ్చలవిడిగా మురుగుకాలువల ఆక్రమణ
- నిరుపయోగంగా చెత్త నుంచి సంపద కేంద్రాలు



వెంకోజిగారి పల్లెలో కాలువపై నిర్మించిన ఇల్లు

నిమ్మనపల్లి, మే 31(ఆంధ్రజ్యోతి): మండలంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. మురుగుకాలువలు ఆక్రమణకు గురయ్యాయి. ప్రతి నెల నాలుగో శనివారం స్వచ్ఛతాహి కార్యక్రమాలను నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా అధికారులు మాత్రం తూతూ మంత్రంగానే నిర్వహిస్తున్నారు. ఎక్కడో ఒక చోట పని చేసినట్లు ఫొటోలకు పోజులిచ్చి వాటిని ఉన్నతాధికారులకు పంపించి చేతులు దులుపుకుంటున్నారు. అన్ని పంచాయతీల్లోనూ చెత్త సంపద కేంద్రాలున్నా, వాటిలో చెత్త మాత్రం వేయడం లేదు. దీంతో గ్రామాల్లోని వీధుల్లో చెత్త పేరుకుపోతోంది. బస్టాండులో పడిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించకుండా బాహాదా కాలువలో పడేస్తున్నారు. కొండయ్యగారిపల్లి పంచాయతీ వెంకోజిగారి పల్లిలో దాదాపు రెండేళ్లగా కాలువలను శుభ్రం చేయకపోడంతో చెత్త చెదారం పేరుకుపోయి మురుగు ప్రవహించడంలేదు. పైగా మురుగు కాలువలపై ఇళ్లను నిర్మించుకోవడంతో ఆ ప్రాంతాల్లో కాలువల్లో పూడిక తీయడం కూడా కష్టంగా మారింది. ముష్టూరు పంచాయతీలో చెత్త ఎక్కడ పడితే అక్కడ కుప్పలుగా కనిపిస్తోంది. కోళ్ల వ్యర్థాలను సమీపంలోని బ్రిడ్జి వద్ద పడ వేస్తుండడంతో దుర్గంధం వెలువడతోంది చెత్త నుంచి సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని పక్షం రోజుల క్రితం డీఎల్ పీవో నాగరాజ ఆదేశించినా కార్యదర్శులు మాత్రం పట్టించు కోలేదు. దీంతో స్వచ్ఛఆంధ్ర.. స్వచ్ఛతాహి కార్యక్రమాలు అపహాస్యంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి అక్రమ కట్టడాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చౌక ధరల దుకాణాలకు పునర్‌వైభవం

- తంబళ్లపల్లి టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి



ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో జయచంద్రారెడ్డిని శాలువా కప్పి సన్మానిస్తున్న డీలర్లు

పెద్దతిప్పసముద్రం మే 31 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో పౌరసరఫరాల వ్యవస్థను జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేయగా వాటికి కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే రేషన్ షాపులకు ప్రాణం పోశారని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నాయకులు దాసరిపల్లె జయచంద్రారెడ్డి తెలిపారు. ములకలచెరువులోని టీడీపీ కార్యాలయంలో పీటీఎంకు చెందిన డీలర్లు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా ప్రభుత్వానికి భారీగా గండి పడుతుండడంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వాటిని రద్దు చేసి, రేషన్ షాపుల్లోనే బియ్యం తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 వరకు ఏ రేషన్ షాపులోనైనా సరుకులు తీసుకోవచ్చునన్నారు. అనంతరం డీలర్లు మాట్లాడుతూ మండలంలోని కమ్మ చెరువు, పులికల్లు గ్రామాల్లోని రేషన్ షాపుల్లో నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆదివారం రేషన్ పంపిణీ చేస్తారని తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం

పీలేరు రూరల్: సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పీలేరు తహసీల్దార్ భీమేశ్వర రావు, సీఎస్‌డీటీ విజయకుమార్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం వారు పీలేరులో మాట్లాడుతూ ఇక నుంచి ప్రభుత్వ చౌకదుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామన్నారు. మండలంలో 56 చౌకధరల దుకాణాలుండగా 1122 అంత్యోదయ అన్నయోజన కార్డులు, 21,614 బియ్యం కార్డులు ఉన్నాయని తెలిపారు. ఇందులో ఏఏవై కార్డుకు 35 కిలోల బియ్యం, ఒక కిలో చక్కెర ఇస్తామన్నారు. ఇతర కార్డులలో ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున కార్డులో ఉన్న వారందరికీ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 వరకూ ప్రతి నెలా చౌకదుకాణాలు అందుబాటులో ఉంటాయన్నారు. డీలర్లు విధిగా పనివేళలు పాటించాలని సూచించారు. కార్డుదారులతో గౌరవంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం పీలేరు పట్టణం అయ్యపురెడ్డి కాలనీలో ఉన్న 9వ షాపు నుంచి అధికార పార్టీ నేతలు, ప్రభుత్వ అధికారులు పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు.

కలకడ : ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రేషన్‌ను దుకాణాల వద్దే పంపిణీ చేయాలని తహసీల్దార్ ఫణికుమార్ డీలరను ఆదేశించారు. శనివారం డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్ని రేషన్‌షాప్‌లో విధిగా ప్రతి నెల ఒకటి నుంచి 15వ తేది వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు సాయంకాలం 4 నుంచి 8 గంటల వరకు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

5న ఉచితంగా మొక్కల పంపిణీ: సబ్ డీఎఫ్‌వో



ఎఫ్ఆర్‌వోకు సూచనలిస్తున్న సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు

మదనపల్లె టౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని అటవీశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తామని సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక సబ్ డీఎఫ్‌వో కార్యాలయంలో మదనపల్లె ఎఫ్ఆర్‌వో ప్రసాదరావుకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సబ్ డిస్ట్రిక్ పరిధిలోని మదనపల్లె, సానిపాయ, రాయచోటి, పీలేరు రేంజ్ పరిధిలో జూన్ 5న పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు, రైతులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు అటవీ నర్సరీ నుంచి 90 వేల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఇందులో ఎర్రచందనం, టేకు, నారేప, తపసి రకం మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. వర్షాలు విస్తారంగా పడే అవకాశాలు ఉండటంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో డీ గ్రేడ్ అటవీ ప్రాంతాల్లో కూడా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మరో రెండు రోజుల్లో ఏయే అటవీ ప్రాంతాల్లో మొక్కలను ఎంత శాతం నాటాలో సిబ్బందికి లక్ష్యాలు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో మదనపల్లె ఎఫ్ఆర్‌వో జె.ప్రసాదరావు పాల్గొన్నారు.

'పొగాకు వాడకంతో జీవితాలు దుర్భరం'



వాల్మీకిపురం: పొగాకు వినియోగంపై వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీ



రామసముద్రం: పొగాకు వాడకంపై ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

వాల్మీకిపురం, మే 31(ఆంధ్రజ్యోతి): పొగాకు వాడకం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తి జీవితాలు దుర్భరం అవుతాయని వాల్మీకిపురం ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల తయారీదారులు తప్పుడు ప్రకటనలతో నూతన తరాన్ని ప్రభావితం చేస్తున్నారని, అలాంటి ప్రకటనలను నమ్మరాదన్నారు. మోసపూరిత ప్రణాళికలను బహిర్గతం చేయడం, యువత, సామాన్యులు ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకునేలా అవగాహన కల్పిద్దామన్నారు. అనంతరం అసత్య ప్రచారాలను తిరస్కరిద్దాం, యువతను రక్షించుకుందాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ప్రజలు కూడా అనర్థాలను గుర్తించి పొగాకు వాడకం మానుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సోని, శివాని, ఆసిఫ్, జ్ఞానేశ్వర్, మమత, హర్షితరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్‌రఫి, టీబీ సూపర్‌వైజర్ నాగిరెడ్డి, ఫిజియో కృష్ణ, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మదనపల్లె టౌన్: ప్రతి ఒక్కరు పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య ఆస్పత్రి నిర్వాహకులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం పొగాకు , రక్తపోటు నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక సొసైటీ కాలనీలో మస్టర్ పాయింట్ల వద్ద మున్సిపల్ వర్కర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పొగాకు వినియోగంతో కలిగే ఆరోగ్య నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లతశ్రీ, ఫీల్డ్ ఆఫీసర్ పవన్ పాల్గొన్నారు.

కురబలకోట: పొగాకు బానిసలైతే జీవితం నాశనమవుతుందని వైస్ ప్రిన్సిపాల్ రామనాథం తెలిపారు. శనివారం మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వరల్డ్ నో టొబాకో డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగా ధూమపానానికి అలవాటు పడుతున్నారని, దీనికి స్వస్తి పలకాలన్నారు. పొగాకును వినియోగించడం వలన అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తోందన్నారు. పొగాకును వినియోగించడం వలన ప్రతి నిమిషానికి 10 మంది మరణిస్తున్నారన్నారు. పొగాకు వలన కలిగే నష్టాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం : సత్సంగ్ ఫౌండేషన్ స్వాస్థ్య ఆస్పత్రి సంయుక్తంగా ం పొగాకు, రక్తపోటు నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుమలరెడ్డిపల్లెలో గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించి అనంతరం పొగాకు వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్వాస్థ ఆస్పత్రి వైద్యులు బృందం డాక్టర్ లతశ్రీ, డాక్టర్ ఆదర్శ్ ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్తులతో పొగాకు నియంత్రణకు సంబంధించి పోస్టర్ ప్రదర్శించి ప్రతిజ్ఞ చేశారు. స్వాస్థ ఆస్పత్రి ఫీల్డ్ ఆఫీసర్ పవన్, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, సిహెచ్‌వో ఉమాదేవి, గాయత్రి, లక్ష్మీదేవి, భానుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

షేడ్‌నెట్ కింద పూల సాగు లాభదాయకం

కలికిరి, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆర్కిడ్, హెలికోనియా, చైనా ఆస్టర్ వంటి పూల మొక్కలను షేడ్ నెట్ కింద సాగుచేయడం ద్వారా లాభాలు గడించవచ్చని అనంతరాజుపేట ఉద్యాన విభాగం ప్రొఫెసర్ రాజా నాయక్ తెలిపారు. ఈ పూల సాగుకు ఆగస్టు, సెప్టెంబరు నెలలు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. స్థానిక కేవీకే కోఆర్డినేటర్ మంజుల ఆధ్వర్యంలో శనివారం కలికిరి పంచాయతీ రాజువారిపల్లెలో కొత్త ఉద్యాన పంటల సాగు, పాడి పశువుల పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. పశు వైద్యాధికారి డాక్టర్ గిరినాథ రెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ పథకాలను అందుబాటులో ఉంచిందన్నారు. మినీ గోకులాలు, షెడ్ల నిర్మాణాలకు రాయితీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పశుపోషణలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతుల గురించి వివరించారు. చూలు కట్టు సమస్య, నులిపురుగులు, పిడుదులు, పొదుగు వాపు వ్యాధి నివారణకు ఉచిత వైద్యంతోపాటు మందులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యాన పంటల కోసం ఫ్రూట్ కవర్లు, ప్యాక్ హౌస్‌ల నిర్మాణాలు, పూల తోటల పెంపకానికి రాయితీలు, ఫారంపాండ్లు ఏర్పాటు వంటివి ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్నట్లు పీలేరు ఉద్యాన అధికారి సుకుమార్ రెడ్డి వివరించారు. ఖరీఫ్ వేరుశెనగలో మొదలు కుళ్ళు, వేరుకుళ్ళు వంటి తెగుళ్ళ నివారణకు కార్బెండజిమ్, మ్యాంకోజెబ్‌లను కలిపి 2 గ్రా. వంతున విత్తన శుద్ధి చేయాలని కేవీవే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త పీరూసాహెబ్ చెప్పారు. విత్తన శుద్ధి విధానాలను ఆయన రైతులకు ప్రదర్శనగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శనివారం మదనపల్లె పట్టణంతో పాటు, మండలంలోని సీటీఎం, కొత్తవారిపల్లె, పోతబోలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబు అన్ని హామీలు వరుసగా అమలు చేస్తున్నారన్నారు. అనంతరం ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపీడీవో తాజ్‌మస్రూర్, ఎస్‌బీఐ కాలనీలో టీడీపీ నాయకులు నాదెళ్ల శివన్న, 14వ వార్డులో నాగూర్‌వలి పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కారానికి పెద్ద పీట'

ములకలచెరువు, మే 31(ఆంధ్రజ్యోతి): తాగునీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తంబళపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక కదిరి రోడ్డులో శనివారం రూ.3.50 లక్షలతో కొత్త తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండలంలోని బురకాయలకోటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో హరినారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దినేష్‌కుమార్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కేవీ రమణ, నేతలు ముత్తుకూరు మౌలా, జేసీబీ సుధాకర్‌నాయుడు, రామకృష్ణమరాజు, విజయ్‌కుమార్, మురళీస్వామి, గోపాల్‌రాజు, ఫజురుల్లా, దూలం నీలకంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు'



ఆర్‌వోను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ, కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు

మదనపల్లె, మే 31(ఆంధ్రజ్యోతి):ఉత్తమసేవలకు నిత్యం గుర్తింపు ఉంటుందని మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ, మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల తెలిపారు. మున్సిపల్ రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆర్‌వోను కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ ఆయా మున్సిపాలిటీలలో 38 ఏళ్ల పాటు ప్రజలకు సేవలు అందించి, ఇక్కడ పదవీ విరమణ పొందడం తమకు సంతోషంగా ఉందని, రెండేళ్లపాటు విజయ్‌కుమార్ చేసిన సేవలను కొనియాడారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.ఎ.నూర్‌ఆజాం, కౌన్సిలర్లతోపాటు ఆర్‌ఐలు కె.శ్రీనివాసులు, తిరుమల, డీఈ శ్రావణి, ఏఈ రూపేష్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

గుర్రంకొండ, మే 31(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు విధుల్లో అంకితభావంతో పని చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని ఎంపీడీవో వెంకటేశులు అ న్నారు. కార్యాలయ ఏవో నాగశివారెడ్డి శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధులను సమర్థవం తంగా నిర్వహించినప్పుడే విలువ పెరు గుతుంద న్నారు. అనంతరం నాగశివారెడ్డిని శాలువతో సన్మా నించారు. సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అలరిస్తున్న మహాభారత యజ్ఞం

మదనపల్లె అర్బన్, మే 31(ఆంధ్రజ్యోతి): పట్టణం లోని టిప్పుసుల్తాన్ మైదానంలో పది రోజులుగా నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ద్రౌపదీ కల్యాణం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యుడు బీజే పీ వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగలు పీలేరుకు చెందిన భాగవ తారిణి స్వర్ణలత హరికథ, రాత్రి వేంకటేశ్వర నాట్య కళామండలి ఆధ్వర్యంలో నాటకాలు ప్రదర్శిస్తున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రామచంద్ర నాయుడు, కోసూరిభవాని, లోకేశ్, మగసాల శ్రీనివాసులు, మోడెం కరుణాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం'

తంబళ్లపల్లె, మే 31(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ వ్యాధి పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని..ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్ అన్నారు. శనివారం తంబళ్లపల్లెలో ఐసీటీసీ, కృషి సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీపై వీధి నాటకం ద్వారా అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎన్ని మార్గాల ద్వారా వ్యాపి స్తుంది, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ మార్గాల గురించి కళాజాత ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి తేజస్విని, ఎల్‌టి బాలాజీ, ప్రాజెక్టు మేనేజరు శ్రీనివాసులు, ఓఆర్‌డబ్ల్యూ రేఖ, సావిత్రి, నటరాజ కళాబృందం, తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ములకలచెరువు, మే 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడ్ ఆఫ్ అండ్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అధర్యంలో శనివారం స్థానిక బ్లాసం డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాకు మొత్తం 84 మంది హాజరు కాగా 32 మంది ఉద్యోగా లకు ఎంపికయ్యారు. జాబ్‌మేళాకు ఎంపికై న యువతీ, యువకులను కళాశాల చైర్మన్ పవన్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్ర మంలో నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి వెంకటేశ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి సేవలు అభినందనీయం



కృష్ణమూర్తి దంపతులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

వాల్మీకిపురం, మే 31 (ఆంధ్రజ్యోతి): అధ్యాపకుడిగా, సంఘ సేవకుడిగాను, మూడు దశాబ్దాలుగా మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యుడిగా జె.కృష్ణమూర్తి సేవలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర కురబ కార్పొరేషన్ వల్లిగట్ల వెంకటరమణ తెలిపారు. వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న కృష్ణమూర్తి పదవీ విరమణ సందర్భంగా శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి దంపతులను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ కృష్ణమూర్తి ఎంతో నిబద్ధతగా పనిచేసి, నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ ఆధ్యాత్మికంగా, సంఘ సేవకుడిగాను ఆయన అందించిన సేవలను కొనియాడారు. కళాశాల అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు, స్థానిక కళాశాల విద్యార్థులు కృష్ణమూర్తిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, నాయకులు పీవీ నారాయణ, రాజేంద్రాచారి, కోసూరి రమేష్, మురళి, నారాయణరెడ్డి, గాంధీపే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించండి

కురబలకోట, మే 31(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్త శ్రీనివాసులు రాధ పిలు పునిచ్చారు. శుక్రవారం మండలంలోని తెట్టులో కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు రైతులు సన్నద్ధం కావాలన్నారు. వరి, వేరుశెనగతో పాటుగా నూతన వంగడాలపై రైతులకు అధిక దిగుబడులు ఎలా సాధించాలో తెలియజేశారు. టమోటాకు చీడ, పీడలు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కలికిరి విజ్ఞా కేంద్రం సమన్వయకర్త మంజుల, వ్యవసాయ సంచాలకులు శివశంకర్, వ్యవసాయాధికారి రాధ, నవీన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టమోటాలో పురుగుల మందుల వాడకం నియంత్రించాలి

మదనపల్లె టౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): టమోటా సాగులో రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగాన్ని నియంత్రించాలని కేవీకే సమన్వయకర్త కె.మంజుల పేర్కొన్నారు. శనివారం మండలంలోని పొన్నేటిపాళెం గ్రామం వద్ద ఏవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ పథకంపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఏడీఏ శివశంకర్ మాట్లాడుతూ సాగులో లైజర్స్ వాడటం వలన భూసారంలో మూలకాలు సమర్థవంతంగా వాడుకోవచ్చన్నారు. ఉద్యానశాఖ అధికారి ఈశ్వర్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు.

సెలవుపై వెళ్లిన సబ్‌కలెక్టర్

మదనపల్లె టౌన్, మే 31(ఆంధ్రజ్యోతి): మదన పల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ సెలవులో వెళ్ళినట్లు తెలిసింది. వ్యక్తిగత కారణాలతో ఈనెల 31 నుంచి జూన్ 3 వరకు సెలవు పెట్టినట్లు సమాచారం. సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో డీఏవో రాఘవేంద్ర అర్జీలు స్వీకరించనున్నారు.

బస్సులను కండిషన్‌లో ఉంచాలి: డీపీటీవో

మదనపల్లె అర్బన్, మే 31(ఆంధ్రజ్యోతి):ఆర్టీసీ బస్సులను కండిషన్‌లో ఉంచాలని, అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని డీపీటీవో రాము అన్నారు. శనివారం మదనపల్లె వన్, టూ డిపోలను పరిశీలించారు. అనంతరం స్టార్‌లైన్ బస్సు ఆన్‌రోడ్ టెస్టును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు స్టాండులను శుభ్రంగా ఉంచాలన్నారు. బస్సులో ప్రయాణికులకు అనుకూలంగా సేవలు ఉండాలని చెప్పారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మాట్లాడి ఆకర్షించాలని తెలిపారు. కార్యక్రమంలో టూ డిపో మేనేజరు అమరనాథ్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.